# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**మార్చి - 2017**

సంపుటి- 43 సంచిక : 03



## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | - 04 |
| ఏవిఎస్ ఆదర్శాలే మనకు స్ఫూర్తి.... | - 05 |
| నామినేషన్స్ .... | - 06 |
| మార్పుకు సిద్ధంకండి.... | - 09 |
| చరిత్ర సృష్టించిన ఇస్రో | - 10 |
| ఆంగ్ల బోధన సరే .... | - 11 |
| ఉపాధ్యాయుడికి ప్రశాంతత.... | - 13 |
| తరగతి గదిలో తల్లి (కథ) | - 14 |
| విద్యావ్యవస్థలో పరీక్షల.... | - 17 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| బయోమెట్రిక్‌కు బలైన ఉపాధ్యాయిని | - 20 |
| ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సంరంభం | - 21 |
| సదస్సులు - సమావేశాలు | -25 |
| సిపిఎస్ రద్దుకై ప్రాతినిధ్యాలు | - 29 |
| కవితలు | - 33 |
| ప్రభుత్వఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | 1250-00 |
| 5 సం॥ చందా | : | 650-00 |
| సం॥ చందా | : | 150-00 |
| విడిప్రతి | : | 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBINO534641**



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# మహిళా భాగస్వామ్యం పెరగాలి

**నే**డు అన్ని రంగాలలో మహిళలు పురోగమిస్తున్నారు. తాము పనిచేసే రంగంలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారు. విద్యా వైజ్ఞానిక, రాజకీయ రంగాల్లో పై చేయి సాధిస్తున్నారు. అయినప్పటికీ మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉన్నది. ప్రపంచీకరణ విధానాల ఫలితంగా విస్తరిస్తున్న వినిమయ సంస్కృతి. మహిళా సమస్యలను మరింత పెంచిపోషిస్తున్నాయి. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు మహిళా హక్కులను కాలరాస్తున్నాయి.

సమాజం ఎన్ని రంగాలలో ఎంత ఎదిగినా స్త్రీ పట్ల సగటు పురుషుని దృక్పథం వెనుకనే ఉంది. మహిళా హక్కుల ఉల్లంఘన, వారిపై ప్రదర్శించే అణచివేత, అసమానతలూ పెరిగిపోతూనే ఉన్నాయి. స్త్రీ పురుష సమానత్వంపై ఎంత చెబుతున్నా దేశంలో మహిళా ఓటర్ల సంఖ్య 48శాతంగానే వుంది. పార్లమెంట్‌లో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్య 11శాతం మించి లేదు. మహిళా సాధికారత గురించి ఎన్ని పథకాలు పెట్టినా ప్రణాళికలకే పరిమితమౌవుతున్నాయి. ప్రజాస్వామ్యం అమలులోకి వచ్చి ఇన్నేళ్ళు అయినా మహిళా సాధికారత ఇంకా చర్చల దశలో ఉండటం విచారకరం.

విద్యారంగంలోనూ నూరు శాతం బాలికలు బడిలో చేరడంలేదు. చేరినా వివిధ కారణాలతో వివిధ స్థాయిలలో డ్రాపౌట్లుగా మిగులుతున్నారు. ప్రతి బాలిక తప్పనిసరిగా ప్రాథమికోన్నత విద్య పూర్తి చేసేట్లు చూడవలసిన బాధ్యత సమాజం ప్రభుత్వంపై ఉన్నది. విద్యావంతురాలైన మహిళ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించ కలుగుతుంది.

విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. వారి సమస్యలూ పెరుగుతున్నాయి. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక వసతి, మరుగుదొడ్ల కొరత, శిశుసంరక్షణా సెలవు పెంపుదల తదితర సమస్యలు పరిష్కరించబడాల్సి ఉన్నది.

ఉపాధ్యాయుల ఉమ్మడి సమస్యలు, విద్యారంగ సమస్యల కోసం యుటియఫ్ వంటి సంఘాలు తమతమ స్థాయిల్లో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మహిళా ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, మహిళలను చైతన్యపరచి ఉద్యమాలలోకి సమీకరించడం, మహిళా నాయకత్వాన్ని అభివృద్ధిపరచడం కోసం యుటియఫ్ మహిళా విభాగం ప్రత్యేక కృషి చేస్తున్నది. సమావేశాలలో, ఆందోళనా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలి.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం, సమానత్వం, ఆర్థిక స్వేచ్ఛ, ఆత్మ గౌరవాలను కాపాడు కోవడం, మహిళా రిజర్వేషన్ బిల్లు సాధించుకోవడం, పెరుగుతున్న ధరల నియంత్రణ వంటి అంశాలపై ఉద్యమించడానికి మహిళలు సిద్ధపడాలి. పలు ప్రజాస్వామిక సంస్థలు నిర్వహించే పోరాటాలలో ప్రత్యక్ష భాగస్వామ్యం కావాలి. అప్పుడే ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం ఆశించిన మహిళా సాధికారత, నేతృత్వం, భాగస్వామ్యం సాధ్యపడుతుంది.

# జాతీయం అంతర్జాతీయం

## పెద్దనోట్ల రద్దుతో ఇండియాలో తగ్గనున్న జీతాల పెరుగుదల

ఇండియాలో జీతాల పెరుగుదల గత సంవత్సరం కంటే తక్కువ కానున్నట్లు అన్‌హెవిట్ రిపోర్టు అంచనా వేసింది. గత సంవత్సర జీతాల పెరుగుదల 10.2 శాతం కాగా, 2017 సంవత్సరానికి జీతాల పెరుగుదల9.5 శాతంగా ఉండబోతోంది. నోట్లరద్దుతో ఏర్పడిన వృద్ధి మాంద్యంతోపాటు బ్రెగ్జిట్, అమెరికా ప్రభుత్వ విధానాలు దీనికి కారణంగా రిపోర్టు తెలిపింది. 2008లో అమెరికాలో ఏర్పడి ప్రపంచమంతా చుట్టుకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా ఆర్థిక మాంద్య ప్రభావం ఏమీలేదన్న భారత్‌లో సైతం 2009లో కనిష్టంగా 6.6శాతం మాత్రమే జీతాల పెరుగుదల కనిపించింది. మళ్ళా ఇప్పుడు నోట్లరద్దు పుణ్యమా అని జీతాల పెరుగుదల తగ్గబోతోంది. భారత్‌లో 2011-12లో గరిష్టంగా 12.6% జీతాల పెరుగుదల జరిగింది. 2009 మినహా గత 15 సం॥ల్లో భారత్‌లో జీతాల పెరుగుదల బాగానే వుండింది. మనదేశ పాలకుల ప్రజావ్యతిరేక విధానాలు, ప్రపంచ పరిణామాలు మన మధ్యతరగతి జీతాల్ని, జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో పై పరిణామాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

## ఆంధ్రప్రదేశ్‌లో అధ్వాన్నంగా పాఠశాలలు

మన రాష్ట్రంలో పాఠశాలల స్థితి ఎంత అధ్వాన్నంగా వుందో రాజ్యసభలో కేంద్రమంత్రి ఉపేంద్ర కుష్వాహ్ చేసిన ప్రకటన తెలియ జేస్తుంది. మన రాష్ట్రంలో వున్న షుమారు 45,000 మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో 8,662 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలల్ని మంత్రి చేసిన ప్రకటన - అంతర్జాతీయ పాఠశాలలు, డిజిటల్ పాఠశాలలు, నాలెడ్జ్ హబ్‌ల గురించి నిత్యం పలికే మన రాష్ట్ర పాలకుల పలుకుల బండారం బయట పెడుతోంది.

రాష్ట్రంలో 8,417 ప్రాథమిక, 213 మాధ్యమిక, 32 సెకండరీ స్కూళ్ళు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా వున్నాయి. వామపక్ష ప్రభుత్వం వున్న "త్రిపురలో ఒక్క ఏకోపాధ్యాయ పాఠశాల కూడా లేదని" మంత్రి తెలిపారు. అలాగే పాండిచ్చేరి, చండీఘర్, లక్ష్య దీవుల్లో కూడా ఏకోపాధ్యాయ పాఠశాలలు లేవు. ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా వున్న రాష్ట్రాలు బిజెపి పాలిత రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లు. మంచి ప్రాథమిక పాఠశాలకు 5+1 టీచర్లు, 6 తరగతి గదులు, 150 మంది విద్యార్థులు వుండాలి. ఇలాంటి స్కూళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో 4% మాత్రమే. కేరళలో అయితే 98%, తమిళనాడులో 82% ఇలాంటి స్కూళ్ళు వున్నాయి. అందుకే ఆ రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్య పటిష్టంగా వుంది. ఇటీవలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా సంస్కరణలు చూస్తే ప్రస్తుత స్థితిని కూడా దిగజార్చేవిధంగా వున్నాయి.

## గత 5 ఏళ్ళుగా భారత్‌లో పెరుగుతున్న నిరుద్యోగం

గత ఐదేళ్ళుగా భారత్‌లోని అన్ని వర్గాల్లో నిరుద్యోగం పెరుగుతూ వుందని సాక్షాత్తు కేంద్ర ప్రణాళికా శాఖామంత్రి ఇంద్రజిత్‌సింగ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి "షెడ్యూల్ కులాల్లో నిరుద్యోగం 56 శాతం పెరగగా, షెడ్యూల్ తెగల్లో 69 శాతం, వెనుకబడిన కులాల్లో 62 శాతం పెరిగిందని" తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాల్లో నిరుద్యోగం 31 శాతం పెరిగింది. మానవ అభివృద్ధి సూచికల వైపు నుంచి చూస్తే ఇటీవల కొంత పురోగతి కన్పించినా సామాజిక వర్గాల మధ్య అంతరాలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. దీనికి పేదరికం, నిరక్షరాస్యత, పనికోసం ఇతరులపై ఆధారపడడం- కారణాలుగా వున్నాయి. 2011-12 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాలు 31.5%, షెడ్యూల్ తెగలు 45.3% పేదరికంలో వున్నాయి.



సరళీకరణ ఆర్థిక విధానాల ఫలితంగా ఒకవైపు దేశ సంపద పెరిగింది, కుబేరులు పెరుగుతున్నారు. మరోవైపు సామాజిక వర్గాల మధ్య అసమానతలు, పేదరికం కూడా పెరుగుతున్నది. కింది వర్గాల సాంఘీక అవకాశాలు కూడా నానాటికి తగ్గిపోతున్నట్లు పై నిరుద్యోగ గణాంకాలు తెలుపుతున్నాయి.

## ఢిల్లీ యూనివర్శిటీ ఉద్యమానికి అంతర్జాతీయ మద్దతు

ఢిల్లీ యూనివర్శిటీలో విద్యార్థులు, ప్రొఫెసర్లు చేస్తున్న ఉద్యమానికి అంతర్జాతీయ మద్దతు లభించింది. రాంజాస్ కాలేజీలో జరిగిన హింసాకాండ మాకు ఆందోళన కల్గించిందని అంతర్జాతీయ మేధావులు తమ లేఖలో పేర్కొన్నారు. "బహిరంగ చర్చలకు విద్యార్థులు చేసే ప్రతి ప్రయత్నాన్ని ఎబివిపి మధ్యలో జోక్యం చేసుకొని హింసా త్మకంగా మారుస్తోంది. జెఎన్‌యు, హెచ్‌సియు, జాద్‌పూర్ యూనివర్శిటీ, ఐఐటి చెన్నై వంటి విద్యా సంస్థల్లో సంఘపరివార్ అలజడి సృష్టించింది. భారతీయ ఆత్మను నాశనం చేయడమే దాని అజెండా" అంటూ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖపై సంతకం చేసిన వారిలో కొలంబియా, కాలిఫోర్నియా, పెన్సిల్వేనియా, న్యూయార్క్, బర్కిలీ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు వున్నారు.

రాంజాస్ కాలేజీలో ఆంగ్ల విభాగం నిర్వహించిన సెమినార్‌ను ఒక విద్యార్థి సంఘం కార్యకర్తలు అడ్డుకోవడం, తర్వాత జరిగిన నిరసన ర్యాలీలో పోలీసులు విద్యార్థుల్ని, ప్రొఫెసర్లను, మీడియా ప్రతినిధులను తీవ్రంగా గాయపర్చడం జరిగింది. కార్గిల్ అమర వీరుని కుమార్తె గుర్మెహర్ కౌర్ ఈ సంఘటనపై సామాజిక మాధ్యమంలో "నేను ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థిని. ఎబివిపికి భయ పడేది లేదు. నేను ఒంటరి కాదు. దేశంలో ప్రతి ఒక్క విద్యార్థి నాతో వున్నాడు" అంటూ పోస్ట్ చేసింది. దీనిపై బిజెపి మంత్రులు ద్రోహిగా ఆమెను చిత్రీకరిస్తూ ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మేధావులు ఆందోళన చెందుతూ లేఖ ద్వారా స్పందించారు.

## డిస్మిస్ అయిన టర్కీ టీచర్లకు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం

20మంది సభ్యులతోకూడిన యూరప్ దేశాల ఉద్యోగ సంఘాల నాయకులు టర్కీకు వెళ్ళి సస్పెండ్ లేదా డిస్మిస్ కాబడిన వేలాది టీచర్లకు మద్దతుగా నిలువబోతున్నారు. 2016 జులైలో టర్కీలో జరిగిన రాజకీయ కుట్రకు బలిపశువుల్నిగా చేస్తూ టర్కీ ప్రభుత్వం 1,05,000 మంది ఉద్యోగుల్ని - అందులో 37,000మంది టీచర్లు - డిస్మిస్ చేసింది. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఒకసారి డిస్మిస్ అయిన వ్యక్తి వేరొక పోస్టుకు కూడా అర్హుడు కాడు. టర్కీలో ఎమర్జెన్సీ ఈ స్థితిని ప్రకటించడం వల్ల, చివరకు రిటైర్మెంటు సదుపాయం కూడా పొందలేక వేలాదిమంది టీచర్లు రోడ్డున పడ్డారు. యూరప్ దేశాల సంఘాల నుండి ఒత్తిడి రావడంతో టర్కీ ప్రభుత్వం దిగివచ్చి విడివిడిగా విచారించి పరిష్కరించ పూనుకొంది. అయినా అది కంటి తుడుపు చర్యగానే మిగిలింది. టర్కీ టీచర్ల న్యాయ పోరాటానికి మద్దతుగా ఎడ్యుకేషనల్ ఇంటర్నేషనల్ 65,000 యూరోలు సమీకరించి అందజేసింది.

# ఏవిఎస్ ఆదర్శాలే మనకు స్ఫూర్తి కావాలి

ఆం.ప్ర.ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావంలో కీలకపాత్ర పోషించి రజతోత్సవాల వరకు 25 సం॥ల పాటు సంఘ ప్రధానకార్యదర్శిగా, తర్వాత ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకునిగా బాధ్యతలు నిర్వహించిన అప్పారి వెంకట స్వామి 2001 మార్చి 21న మరణిం చారు. యుటియఫ్ ఆవిర్భావం నుండి సంఘ నిర్మాణంలో, నిర్వహణలో తనదైన శైలితో సంఘ అభ్యున్నతికి పాటుపడ్డారు. అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) గురించి చెప్పుకోవటం అంటే యుటియఫ్ ఉద్యమ చరిత్రను మననం చేసుకోవడమే.

ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు చెన్నుపాటి లక్ష్మయ్య భావాలకు వారసులై సమైఖ్య ప్రజాతంత్ర ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించేందుకు నడుంబిగించారు. చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10న ఆం.ప్ర.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించింది. 1974 అక్టోబర్‌లో రాజమండ్రిలో ప్రథమ మహాసభ నిర్వహించారు. నాటినుండి ఏవిఎస్ నాయకత్వం లో యుటియఫ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో, మేనేజ్‌మెంట్లకు, క్యాడర్ల ఉపాధ్యాయులను కలుపుకొని బలమైన సంఘంగా ఎదిగింది.



1975 జనవరిలో ఐక్యఉపాధ్యాయ మాస పత్రికను ప్రారంభించిన అనంతరం సంఘం, పత్రిక నిర్వహణ కోసం విజయవాడలో రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయ ఉద్యమం కోసం తన నివాసాన్ని అమలాపురం నుండి విజయవాడకు మార్చారు. పూర్తికాలం సంఘం కోసం పనిచేస్తేనే ఉద్యమాన్ని విస్తృత పరచగలమని భావించి తన 16 సం॥ల సర్వీసును వదలుకొని 1978లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని పూర్తికాలపు కార్యకర్తగా పనిచేసిన త్యాగజీవి ఏవిఎస్.

ఉపాధ్యాయ ఉద్యమానికి సంఘ నిర్మాణమే పునాదని భావించే వారు ఏవిఎస్ యుటియఫ్‌లో ప్రజాస్వామ్యయుతంగా, సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం అమలు చేయాలనేవారు. నిర్ణయాలను రూపకల్పన చేయడంలో, అమలు చేయడంలో కీలకపాత్ర పోషించేవారు. ఆయన మార్గదర్శకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలకు సంఘాన్ని విస్తరించారు. సంఘ సభ్యత్వం 7000 నుండి 2000 సం॥లో జరిగిన రజతోత్సవ సభ నాటికి లక్షకు సభ్యత్వానికి చేర్చారు. సంఘం అన్ని స్థాయిల్లోనూ సంఘ నిబంధనావళి ఖచ్చితంగా అమలు జరపాలని కోరేవారు. ఆర్థిక విషయాల్లో ఖచ్చితంగా ఉండేవారు. సంఘ జమాఖర్చులు ఎప్పటికప్పుడు చెబుతూ పారదర్శకత పాటించాలని కోరేవారు. సంఘ అవసరాలకు పొదుపుగా ఖర్చుచేసి మిగిలి సొమ్ముతో నాటి రాష్ట్ర కేంద్రంతోపాటు జిల్లా కేంద్రాలలో విలువైన యుటియఫ్ భవన నిర్మాణాల కోసం కృషి చేశారు.



**ఎస్.కుమార్ రాజా**
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

చెరగని చిరునవ్వుతో కార్యకర్తలను పలకరించడం, ఆప్యాయంగా మాట్లాడడం, ఆదరాభిమానాలు కలిగి ఉండటం ఆయన సొంతం. అవే మనకు ఆదర్శనీయం కావాలి. కార్యకర్తలలో ఉద్యమ అవగాహన, రాజకీయ పరిజ్ఞానం పెంచడానికి ప్రత్యేక సిలబస్ రూపొందించి శిక్షణా తరగతులు నిర్వహించేవారు. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిదాయకంగా బోధించి కార్యకర్తలను కర్తవ్యోన్ముఖులను చేసేవారు. రాష్ట్రంలో మొట్టమొదటగా ఉపాధ్యాయులకు డైరీ, ప్రభుత్వ ఉత్తర్వులతో కూడిన అధ్యాపకదర్శినీలు, సామాజికస్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా పేద, మధ్య తరగతి విద్యార్థులకై మోడల్ టెస్ట్ పేపర్లు ప్రచురించడం, అకడమిక్ విభాగాన్ని నెల కొల్పడం ఆయన నాయకత్వంలోనే జరిగింది. ఇతర సంఘాలకు అది అనుసరణీయంగా మారింది.

తుది శ్వాసవరకు సామాజిక స్పృహతో సంఘ నిర్మాణం, అభివృద్ధి మినహా మరో ఆలోచన లేకుండా జీవించిన వెంకటస్వామి తాను నమ్మిన ఆదర్శాలను త్రికరణ శుద్ధిగా ఆచరించి చూపారు. తన కుటుంబ సభ్యులను సైతం ఆ ఒరవడిలోనే తీర్చిదిద్దారు.

నేటి సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ ఫలితంగా సామాజిక పరిస్థితులలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వినిమయ దారీ సంస్కృతి వేగంగా విస్తరిస్తూ, మానవ విలువలు మంట గలుస్తున్న నేటి తరుణంలో నిస్వార్థంగా జీవించడం, నిత్యం చెప్పే ఆదర్శాలను ఆచరించడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. కాని ఏవిఎస్ స్ఫూర్తితో, సంఘ స్ఫూర్తితో ఎదిగిన, ఎదుగుతున్న కార్యకర్తలకు మాత్రం అసాధ్యం కాదు.

అందుకై రాష్ట్రవ్యాప్తంగా ఏవిఎస్ వర్ధంతి సభలను నిర్వహిద్దాం. ఆయన త్యాగాలను మననం చేసుకుందాం, ఆయన చూపిన ఆదర్శాల బాటలో పయనిద్దాం. యుటియఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత సమున్నతంగా తీర్చిదిద్దుదాం. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరించే విధానాలను త్రిప్పికొడదాం. ప్రభుత్వ విద్యారక్షణ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చుదాం. ఇదే ఏవిఎస్‌కు మనమిచ్చే నిజమైన నివాళి.

# వి.బాలసుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి నామినేషన్



చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం చిత్తూరులో ఫిబ్రవరి 16న అట్టహాసంగా, భారీ ర్యాలీతో జరిగింది. ఉద్యమ అభ్యర్థులైన సిట్టింగ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్య, వై.శ్రీనివాసులు రెడ్డిలు తమ నామినేషన్ పత్రాలను వేలాది మంది మద్దతుదారులతో భారీ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరుకు అందించారు. అనంతరం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో బహిరంగ సమావేశం జరిగింది. సమావేశంలో 40 సంఘాలకు చెందిన నాయకులు పిడిఎఫ్ అభ్యర్థులకు సంపూర్ణ మద్ధతు ప్రకటించి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.

ఉపాధ్యాయ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని చూస్తోందన్నారు. పెద్దలు, ఉపాధ్యాయుల సభకు కార్పొరేట్లను, ప్రభుత్వ రంగాన్ని నిర్లక్ష్యం చేసేవారిని పంపేందుకు చూస్తోందన్నారు. శాసనమండలి ఏర్పడిన నాటి నుండీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ప్రభుత్వరంగాన్ని కాపాడుకొనేందుకు అనేక పోరాటాలు చేశామన్నారు.

గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థంగా పనిచేయడంతో పాటు రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగినా మేమున్నామంటూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే ఉద్యమాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్పొరేట్ శక్తులను శాసనమండలిలోకి పంపిస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు.

సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ప్రయోజనాలు కాపాడాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు ఎన్ని కుయుక్తులు పన్నినా బలమైన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక శక్తి ముందు ఓడిపోక తప్పదన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల వరం కాకుండా కాపాడుకోవాలంటే శాసన మండలిలో పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కీలకమన్నారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ బలమైన రెండు ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి అభ్యర్థులుగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగుతున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం యండపల్లి శ్రీనివాసులురెడ్డిల విజయం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్.సోమచంద్రారెడ్డి, ఎస్టియు రాష్ట్ర నాయకులు గంటా మోహన్, యుటియఫ్ జిల్లా నాయకులు సోమశేఖర్ నాయుడు, గుణశేఖర్‌రెడ్డి, సహదేవనాయుడు, శ్రీరామూర్తి, భాషా పండిట్ల సంఘం జిల్లా నాయకులు చంద్రా నరేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ యూనియన్ జిల్లా నాయకులు వైఎస్ రాజు, మధ్య తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు ప్రసాద్ రావు, కాంట్రాక్టు లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాణిలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.



## ఏవిఎస్ వర్ధంతి సభలు జరపండి

**ఉపాధ్యాయ ఉద్యమ అగ్రనాయకులు, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 2001 మార్చి 21న మరణించారు. ఆదర్శవంతమైన, త్యాగపూరితమైన ఆయన జీవితం నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో అన్ని జిల్లా / డివిజన్ / పట్టణ / మండల కేంద్రాలలో మార్చి 21 నుండి 31 వరకు ఏవిఎస్ వర్ధంతి సభలు నిర్వహించి నివాళులర్పించాలని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ పరిస్థితులను వివరించి తదుపరి కార్యాచరణకు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలని యుటియఫ్ కోరుతున్నది.**

# గేయానంద్ - నరసింహారెడ్డి నామినేషన్



అనంతపురం-కడప-కర్నూలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా॥ ఎం.గేయానంద్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో ఫిబ్రవరి 17న నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమా నికి ముందుగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి లలితా కళా పరిషత్ వరకు దాదాపుగా 2500మందితో భారీ ర్యాలీ అత్యంత ఉత్సాహభరితంగా, కోళాహలంగా సాగింది. ర్యాలీ తర్వాత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు వితపు బాలసుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షణ్ముర్తి, జోసెఫ్ సుధీరబాబులు హాజరైనారు.

ఈ కార్యక్రమంలో వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ తదితరులు ఊపిరిగా మండలిలో వాణిని వినిపిస్తామన్నారు. గేయానంద్ లాంటి వారు నిరంతరము రాయలసీమ అభివృద్ధిని గురించి ఆలోచించే వ్యక్తి అని అలాంటి వారు శాసనమండలిలో సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కార దిశగా కృషి సల్పి వ్యక్తి అని, అలాంటి వారిని గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ సాదాసీదాగా కల్పించే వ్యక్తి, ఆడంబరాలు లేని వ్యక్తి, ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి గేయానంద్. ఫ్యాప్టో చైర్మన్‌గా అనేక ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వ్యక్తి కత్తి నరసింహారెడ్డి వంటి వారిని గెలిపించాలన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రస్తుతం సీరియస్‌గా వున్న సమస్య సిపిఎస్ సమస్య అని దాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానములోకి మార్పించాలంటే దేశవ్యాప్త ఉద్యమం రావాలని, అలా రావాలంటే పార్టీలకు విధేయులుగా వుండే వారిచేత కాదని, ఉద్యమ నాయకుల చేత అది సాధ్యమన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూతను, టిఎన్ఐటి పరీక్షల రద్దు, అక్రమ దొడ్డిదారి బదిలీల నిలిపివేత, మున్సిపల్ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్పు తదితర సమస్యల సాధనలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ముందుండి, ప్రభుత్వానికి ఉద్యమాలతో సమాధానము చెప్పాము అని, అలాంటి వారిని ఎన్నుకోవాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుధాకర్, రమణయ్య, గౌరవాధ్యక్షులు నాగేంద్ర బాబు, కార్యదర్శులు వెంకట్రామరెడ్డి, రామప్పచౌదరి, చంద్రశేఖర్ నాయుడు, మారుతీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, సూర్యనారాయణ, రూత్‌ల అధ్వర్యంలో, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, సరళల నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా యుటియఫ్ కార్యకర్తలు, అలాగే కర్నూలు జిల్లా నుంచి అధ్యక్షులు కె.సురేష్‌కుమార్, కడప నుంచి రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు**

| | | |
|---|---|---|
| విడి పత్రిక | - | ` 15.00 |
| సంవత్సరం చందా | - | ` 150.00 |
| అర్థ దశాబ్ది (5 సం॥లు) | - | ` 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | - | ` 1250.00 |

**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ` 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ` 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ` 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ` 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ` 11,000 |

# ఎ.అజశర్మ నామినేషన్




ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం విశాఖపట్నంలో ఫిబ్రవరి 14న అట్టహాసంగా జరిగింది. విశాఖ పట్నంలో ఎల్ఐసి అంబేద్కర్ జంక్షన్ నుంచి సెవెన్‌హిల్స్, నౌరోజీ రోడ్డు, పందిమెట్ట జంక్షన్, ఆంకోశా మీదుగా కలెక్టరేట్‌కు ర్యాలీ నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థి అవధానుల అజశర్మ నామినేషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు దాఖలు చేశారు. అజశర్మ సహా ఎపిటిఎఫ్ రాష్ట్ర నేత సింహాద్రప్పడు, యుటియఫ్ రాష్ట్ర నాయకులు డి.రాము, కె.విజయగౌరి, ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిసరంగ సభ జరిగింది.

మార్చి 9న జరుగనున్న ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అజశర్మ గెలుపునకు కృషి చేయాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ఉద్ఘాటించారు. అజశర్మకు ఉత్తరాంధ్రలో అనేక ప్రజా సమస్యలపై పనిచేసిన అనుభవం ఉందని, మూడు జిల్లాల్లో ఆయన చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారని తెలిపారు. డబ్బు, ఆర్భాటం లేకుండా ప్రచారం చేయగల సత్తా ఒక్క పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే వుందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో గతంలో రూ.కోట్లు ఖర్చు పెట్టిన నాయకులు మన పిడిఎఫ్ అభ్యర్థిపై గెలవ లేకపోవడానికి కారణం ప్రజలు, సామాన్యులు, ప్రజాసంఘాల మద్దతే కారణమని, ఉత్తరాంధ్ర ప్రాంతంలోనూ అజశర్మ గెలుపునకు అదే దోహదపడుతుందని అన్నారు.

**ఉత్తరాంధ్ర వెనుకబాటే అజెండా : అజశర్మ**

అనంతరం పిడిఎఫ్ అభ్యర్థి అజశర్మ వేదికపై మాట్లాడుతూ తనకు రాజకీయ అజెండా లేదని, ఉత్తరాంధ్ర ప్రాంత వెనుకబాటే అజెండా అని అన్నారు. మార్చి 9న జరుగుతున్న ఎన్నికల్లో తనకెవరూ శత్రువుల్లేరని 'వెనుకబాటుతనమే' తనకు ప్రధాన శత్రువని ఆయన ఉద్ఘాటించారు. 206కు పైగా ప్రజా సంఘాలు మద్దతు తెలిపి నిలబెట్టినందునకు ధన్యవాదాలని, ఈ కృషిని పోలింగ్ వరకూ కొనసాగించాలని కోరారు. ర్యాలీని విజయవంతంచేసి, నామినేషన్‌కు వచ్చిన శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం ప్రాంతాల ప్రజా సంఘాల మద్ధతు దారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

పాలకుల విధానాల కారణంగా ఉత్తరాంధ్ర వెనుకబాటుకు గురవు తోందని అన్నారు. 30 సం॥లుగా కార్మికుల, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నానను. అందరి సహకారంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాలకుల నిర్లక్ష్యమే ఈ ప్రాంత అభివృద్ధికి ఆటంకంగా మారిందని, ఈ ప్రాంతం తరపున సమస్యల పై శాసనమండలిలో గళం వినిపించేందుకు సహకరించాలని కోరారు.

ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సింహాద్రప్పడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతోందని, విద్య ప్రైవేటీకరణకు ప్రోత్సహిస్తోందని ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ, మహిళల పక్షాన పనిచేసే నాయకులు మనకు కావాల న్నారు. అజశర్మ ఎప్పటినుండో ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని, అందరూ ఒకేతాటిపైకి వచ్చి అజ శర్మను గెలిపించుకోవాలి.


ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ అజశర్మ శాసన మండలిలో ఖచ్చితంగా కార్మికుల హక్కులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతారన్నారు. అంగన్వాడీలు, కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలపై పోరాటం చేశారని గుర్తు చేశారు. నైతిక విలువలకు కట్టుబడి వుండే అజశర్మ వంటి నాయకుల్ని ఎన్ను కోవాలని, అజశర్మ మహిళా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, మహిళలందరూ ఓటేసి గెలిపించాలన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ప్రతినిధిగా ప్రజలకోసం పనిచేసేటట్లు ఉండాలని, గత 40 సం॥ల నుంచి కార్మిక సంఘాల్లో పనిచేసిన అనుభవం, గత రెండేళ్ల నుంచి ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ద్వారా మూడు జిల్లాల్లో అభివృద్ధికి కృషి అందరికి తెలిసిందన్నారు. ఇలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం ఉత్తరాంధ్ర ప్రజల బాధ్యత అన్నారు.

ఇంకా సభలో ఏపియుటియఫ్ నాయకులు కె.సత్తిరాజు, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు ఎ.బాలకృష్ణ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు సుందరయ్య, సిఐటియు సీనియర్ నాయకులు రామారావు, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామేశ్వరి, నాయకులు రమణా చలం, ఆలిండియా లాయర్స్ బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి రామాంజనేయులు, ఉత్త రాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు ఎం.శ్రీనివాసు, మూడు జిల్లాల యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**ర్యాలీని ఆసక్తిగా తిలకించిన ప్రజలు**

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తోన్న ఎ.అజశర్మ నామినేషన్ వేసేందుకు వందలాదిమందితో సాగిన ర్యాలీని ఆసక్తిగా తిలకించారు. ర్యాలీ అగ్రభాగాన అజశర్మ ఎమ్మెల్సీలు ఎంవిఎస్ శర్మ, రాము సూర్యారావు, ఎపిటిఎఫ్, యుటియఫ్ నాయకులు వున్నారు. ఇళ్ళు, రోడ్డు, బస్సులు, ఆసుపత్రులు, ఆటోల్లో ఉన్న వారంతా పెద్దఎత్తున అజశర్మను చూసి చేతులూపుతూ అభినందనలు తెలియజేశారు. నగరంలో అనేక ర్యాలీలు జరిగిన దాఖలాలున్నప్పటికీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీ పట్ల అనేకమంది ప్రత్యేకంగా ఆస్వాధించడం కనిపించింది. సుమారు 206 ప్రజా సంఘాల మద్ధతుతో అజశర్మ బరిలోకి దిగడం అందరి దృష్టినీ మరలించింది. కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థి, యువత, మహిళా సమస్యలపైనే గాకుండా విశాఖపట్నంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వారితో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యమ సంబంధాలున్న నాయకులై అజశర్మ ర్యాలీలో నామినేషన్‌కు వెళ్లడంతో అనేక తరగతులకు చెందిన ప్రజలు చేతులూపుతూ స్వాగతం తెలిపారు.



# మార్పుకు సిద్ధంకండి - సమాన అవకాశాలకై కదలండి

అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి స్ఫూర్తినిచ్చిన ఘటన 1857 మార్చి 8న న్యూయార్క్‌లో జరిగింది. అది ఒక తీవ్రమైన పోరాటం. పనిచేసే ప్రదేశాలలో సౌకర్యాల కోసం, వేతనాల పెంపు కోసం, పని గంటలు తగ్గింపుకోసం, ఓటు హక్కు కోసం వేలాదిమంది మహిళలు సమ్మె చేశారు. బట్టల మిల్లులలో పనిచేసే మహిళా కార్మికులు ఆకలి కడుపులతో పనిచేయడం కన్నా పోరాడుతూ చావటం మేలు అనే నినాదం మహిళలను కదిలించింది.



కె.విజయగౌరి, UTF రాష్ట్ర సహాధ్యక్షులు

తమను తాము బలమైన ఉద్యమాల ద్వారానే రక్షించుకోగలమనే విశ్వాసం కలిగింది. పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది. మహిళా విముక్తి కోసం, హక్కుల కోసం, ఉద్యోగాల కోసం డిమాండ్ చేశారు. అనంతరం మహిళా విముక్తి ఉద్యమాల గుర్తుగా మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

ఐక్యరాజ్య సమితి ప్రతియేటా ఒక అంశాన్ని ప్రకటిస్తూ పురోగతి సాధించాలని సారాంశంగా ఈ యేడాది కూడా అంతర్జాతీయనినాదంగా "మార్పుకు సిద్ధంకండి" అని ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి 2020 నాటికి 50-50 (సమాన అవకాశాలకై కదలండి) లక్ష్యంతో ప్రకటించింది. మార్పుకు సిద్ధంకండి అంటే సమాన అవకాశాలకై ఒత్తిడి పెంచండి అని అర్థం. ప్రస్తుత రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు మహిళలపై ఎటువంటి ప్రభావం చూపుతున్నాయో అవలోకనం చేసుకోవాలి. ఈ పరిణామక్రమంలో మహిళల స్థానం ఎక్కడ? మనువు కాలంనాటి నుండి ఉండే భావజాలం ఎందుకు కొనసాగు తుంది. మతోన్మాదులు మహిళలపై రకరకాల వ్యాఖ్యలు ఎందుకు కొనసాగుతున్నాయి? వంటి అంశాలు నేటికీ చర్చనీయాం శాలుగా ఉన్నాయి. ఇది మన దేశ పాలకుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శమని చెప్పకతప్పదు. అయినా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటున్నా ప్రగతి నిరోధక శక్తులు ఆటంకంగానే ఉన్నాయి. కానీ స్త్రీల దృక్పథం సార్వత్రికమైనది. తాము తక్కువ వారమనే సాంప్ర దాయభావజాలాన్ని ఛేదించి ఆధునిక మహిళచరిత్రను తిరగరాస్తుం దనే గురజాడ విశాలదృక్పధానికి చేరుకోవాలంటే మహిళలను పట్టి పీడిస్తున్న సమస్యలపై పోరాటాలు చేయాలి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరునికి నిర్దేశించిన రాజ్యాంగపరమైన హక్కులను సాధించి అమలు చేసుకోవాలి. సమాన అవకాశాలు ఎవరో ఇచ్చేవికావు. పోరాటాలతోనే సాధించుకోవాలి. ఇదే ఐక్యరాజ్యసమితి పిలుపు.

**మరి మహిళల స్థానం :**

సమాజంలో కొంత అభివృద్ధి చెందుతున్న మాట వాస్తవం అయినా అంటే మోతాదులో వివక్షత అన్నింటా కొనసాగుతుంది. బాలికల పట్ల కొనసాగుతున్న వివక్ష, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం, ఆహార భద్రత, బ్రతుకు భద్రత లేకపోవడం, మూఢవిశ్వాసాలు, సాంప్రదా యాలలో మహిళలు మగ్గడం, వ్యవసాయ పనులలో బాలికలు భాగ స్వామ్యం కావడం, హింస వేధింపులలో భారత్ ప్రథమ స్థానంలో ఉండటం, కులవ్యవస్థ వెంటాడటం, ప్రేమ, కట్నం పేరుతో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు ప్రధానంగా ప్రకృతి సమతుల్యాన్ని దెబ్బతీసే లింగవివక్షత వంటివి నేటికీ సమాజంలో మహిళలకు సవా ళ్ళుగా ఉన్నాయి.

**మహిళాసాధికారత :**

పాలకులు చెప్పే అభివృద్ధి నాణేనికి రెండువైపుల కనబడాలి. సామాజికంగా గమనిస్తే లింగవివక్షత, వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, ఆడ పిల్లలని గర్భంలో చంపేయడం, ఆడ పిల్లలను అక్రమ రవాణా చేయడం, కులం, మతం, సాంప్రదాయాలతో ఆంక్షలు విధించడం, మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటివి మహిళల స్థానాన్ని కించపరిచేవిగా ఉన్నాయి తప్ప వారి గౌరవాన్ని పెంచేవిగా లేవు. సాంఘిక దురాచారాలు నేటికీ కొనసాగుతున్నాయి.

రాజకీయంగా చట్ట సభల్లో మహిళల స్థానం ఎక్కడ? అని పరిశీలిస్తే పార్లమెంట్‌లో 11% మించి భాగస్వామ్యం లేకపోవడం అవమానం కాదా? 3 దశాబ్దాలుగా పార్లమెంట్‌లో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు అనేక నాటకీయ పరిణామాల మధ్య ఆగుతూనే ఉంది. ఆడవాళ్లకు 33% సీట్లు కేటాయిస్తే ఏలుతున్న వారికి సీట్లు తగ్గిపోతాయని ఆందోళన ఎక్కువ. అందుకే ఈ బిల్లు పాస్ చేయడానికి అన్ని వంకలు పెడతారు.

ఆర్థికంగా నిలదొక్కుకుంటేనే సమాజాభివృద్ధి అని ఆర్భాటాలు బాగా చేస్తారు. ఇది కేవలం ప్రచారానికి మాత్రమే ఆర్థిక సంస్కరణలు పుణ్యమా అంటూ ఉత్పాదకరంగం పెరగకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ఊరికాని ఊరు వలసలు పోతున్నారు. ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. అసంఘటిత రంగంలో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారు. వేతనాల్లో వ్యత్యాసాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, పని గంటలు పెంపు, రాత్రిపూట కూడా పనిచేసే సెక్టారులు కొన్ని ఉన్నాయి. ఉద్యోగాల నుండి తొలగించాలంటే ముందు మహిళలనే తొలగిస్తారు. బలహీన వర్గాల మహిళలకు ఉపాధి ప్యాకేజీలు అమలు చేయకపోవడంతో కడు పేదరికంతో బతుకుతు న్నారు. రెండు దశాబ్దాలుగా చేపట్టిన ఆర్థిక సంస్కరణలు మూలంగా తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది ఆర్థిక సాధికారత అవుతుందా? ఈ విధంగా మహిళలు, పేదలు నేటికీ సాధికారతను సాధించలేని పరిస్థితికి కారణం పాలకులు అనుసరిస్తున్న విధానాలే అని చెప్పకతప్పదు. నిజమైన సాధికారత ప్రగతికి సాధకం అయినా నిర్లక్ష్యం కాబడుతుంది.

**దేశ సమగ్ర, సమ్మిళిత ఆర్థికాభివృదికథ :**

మహిళలు ఆర్థికాభివృద్ధిలో సముచిత స్థానం పొందాలంటే ఆ దేశంలో మహిళల అక్షరాస్యత స్థాయి, లింగవివక్షతలేని మహిళా కార్మిక శక్తిని పెంచడం, ఆదాయాలను పెంచడం వల్లనే సాధ్యపడు

# చరిత్ర సృష్టించిన ఇస్రో



**104 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన పిఎస్ఎల్వీ-సీ37**

శ్రీహరి కోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి పిఎస్ఎల్వీ-సీ37 వాహక నౌక ఫిబ్రవరి 15 ఉదయం 9.28 నిమిషాలకు 104 ఉపగ్రహాలను తీసుకెళుతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగంతో 104 ఉప గ్రహాలను ఒకేసారి కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది ఇస్రో. ప్రపంచంలో తొలిసారి ఇలాంటి చరిత్రాత్మక ప్రయోగానికి ఇస్రో తెరతీసింది.

పిఎస్ఎల్వీ-సీ37 మొత్తం 524 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత సూర్యావర్తన కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. 28.42 నిమిషాల్లో రాకెట్ నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రయోగం ప్రారంభ మైన తర్వాత 17.29 నమిషాలకు కార్టోశాట్-2... రాకెట్ నుంచి 510.383 కిలోమీటర్ల ఎత్తులో విడిపోయాయి.

ఐఎన్ఎస్-1ఏ 17.29 నిమిషాలకు, ఐఎన్ఎస్-1బి 17.40 నిమిషాలకు వాహక నౌక నుంచి విడిపోయాయి. దీని తర్వాత 18.32 నిమిషాల నుంచి 28.42 నిమిషాల మధ్య విదేశీ ఉప గ్రహాలన్నీ 524 కిలోమీటర్ల ఎత్తులో రాకెట్ నుంచి విడిపోయాయి. 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ప్రయోగం విజయ వంతమైనట్లు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి ఇస్రో చైర్మన్ అభినందనలు తెలిపారు.

**ప్రపంచంలో ఏ దేశానికి సాధ్యం కానిది... ఇస్రో సాధించింది**

ప్రపంచ అంతరిక్ష ప్రయోగాల్లోనే ఇస్రో నూతన అధ్యాయానికి తెరలేపింది. ముందెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో 104 ఉపగ్రహాలను ఒకే వాహక నౌక ద్వారా అంతరిక్షంలోకి పంపింది. 104 ఉపగ్రహాల్లో అమెరికాకు చెందినవే 96 ఉన్నాయి. ఇందులో డవు ఉపగ్రహాలు 88, లెమర్ ఉపగ్రహాలు 8. మిగిలిన వాటిలో ఇజ్రాయిల్, కజకిస్తాన్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఒక్కో ఉపగ్రహం, మన దేశానికి చెందినవి మూడు ఉపగ్రహాలు ఉన్నాయి.

మన దేశానికి చెందిన మూడు ఉపగ్రహాల్లో కార్టోశాట్-2714 కిలోలు, ఐఎన్ఎస్-1ఎ, ఐఎన్ఎస్-1బి ఉపగ్రహాలు ఒక్కోటి 14 కిలోల బరువున్నాయి. మిగిలిన ఉపగ్రహాలను బరువు 834 కిలోలు.

**రష్యా, అమెరికాలను వెనక్కి నెట్టిన ఇస్రో**

104 ఉపగ్రహాలను ఒకేసారి కక్ష్యలో విజయవంతంగా ప్రవేశ పెట్టడం ద్వారా అంతరిక్ష ప్రయోగాల్లో రష్యా (37), అమెరికాల (29)ను ఇస్రో వెనక్కి నెట్టింది. అత్యధిక ఉపగ్రహాలను ఒకేసారి కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తొలి ఏకైక దేశంగా భారత్ అవతరించింది.

తుందనేది వాస్తవం. ఈ క్రమంలో పరిశీలిస్తే 141 దేశాలలో ప్రపంచ ఆర్థిక నివేదిక ఆర్థిక అవకాశాలపై రూపొందించిన నివేదికలో భారత్ 134వ స్థానంలో ఉంది. అక్షరాస్యత, లింగవివక్షత, ఆదాయాలు పరిశీలిస్తే బాగా వెనుకబడిన 20 దేశాల్లో భారత్ ఒకటి. మహిళల్లో 68% నిరక్షరాస్యత ఉంది. 41 శాతం బాల్య వివాహాలు జరుగుతు న్నాయి. రక్తహీనతలో 70 శాతం ఉన్నారని, రోజుకు సరాసరిన 100 హత్యలు, 364 లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, నేర విభాగం గణాంకాలు చెబుతున్నాయి. 543మంది సభ్యులున్న పార్లమెంట్‌లో కేవలం 66మంది మాత్రమే మహిళలు ఉన్నారు. ఈ గణాంకాలన్నీ కేవలం మహిళల స్వయంకృతం కాదు. తరతరాలుగా ఏలుతున్న పాలకులు అనుసరిస్తున్న విధానాల పాపం అని చెప్పక తప్పదు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి చైతన్యమే ఆయుధం. అటువంటి చైతన్యమే ఆనాడు మార్పుకుదారి తీసింది. మరల ఈనాటి పరిస్థితుల్లో ఎలా పనిచేయాలి అనేది చర్చించుకోవాలి.

**మార్పుకి సిద్ధపడండి :**

విశాల భారత దేశంలో కోట్లాది మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను త్రిప్పికొట్టాలంటే అనేక పరిమితుల నుండి మన ఆలోచనలకు పదును పెట్టాలి. ప్రతి యేటా మార్చి 8 ప్రచార ఆర్భా టాలకు ప్రభుత్వాలు పరిమితం చేసి ఇదే ఎనలేని మహిళాభివృద్ధి అని చెబుతుంది. ప్రచార ఆర్భాటాలలో మహిళాభివృద్ధిని కోరు కోవడం లేదు. మహిళలను గౌరవించి, నిర్ణయాలలో భాగస్వామ్యం కాగలిగే అభివృద్ధి కావాలి. మహిళలు ప్రగతిశీలంగా అభివృద్ధి చెందడానికి కులం, మతం వంటివి ఆటంకాలుగా ఉన్నాయి. ఇటువంటి ఆటం కాలను తొలగించే బాధ్యత ప్రభుత్వానిది.

మహిళల కోసం, బాలికల కోసం తెచ్చే పథకాలు వస్తున్న అవ కాశాలు చట్టాలు అమలుకాబడాలంటే పోరాడి సాధించుకోవాలి. సమానపనికి సమాన వేతనం అమలు చేసుకోవాలి. అసంఘటిత రంగాల్లో రక్షణ, భద్రతను సాధించుకోవాలి. పని హక్కును గ్యారెంటీ చేసుకోవాలి. యాచకవృత్తి నుండి ఆడ పిల్లలను విముక్తి చేయాలి. కట్నం కష్టాలు, వలసలు తగ్గించాలి. దీనికోసం అన్ని వర్గాల మహిళలు సంఘటితం కావడం వల్లనే సాధ్యపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం, పని హక్కు కోసం, వృత్తి శిక్షణకోసం ఆనాడు చేసిన చారిత్రా త్మక పోరాటాలు ప్రభుత్వరంగాన్ని నిలబెట్టగలిగాయి. అటువంటి వ్యవస్థ గురించి మహిళల వీరోచిత పోరాటాల గురించి చర్చించు కునే ప్రాధాన్యత కలిగిన రోజు మార్చి 8 క్లారా జట్కిన్, రోజాలగ్జెంబర్గ్, అలెగ్జాండ్రాకొల్లంతయ్, కృపస్కయా వంటి అంతర్జాతీయ శ్రామిక మహిళా నాయకులను ఒకపరి మరి మరి తలచుకుని సామాజిక మార్పుతోనే మౌలిక లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి అత్యధిక సంఖ్యాక మహిళలను సంఘటితం చేసి మార్పుకు సిద్ధపడటమే కర్తవ్యంగా ఈ ఏడాది మహిళాదినోత్సవం కావాలని ఆశిద్దాం.

# ఆంగ్ల బోధన సరే, మాధ్యమమేల?

తెలుగు రాష్ట్రాలలో మాతృభాషా మాధ్యమంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కుల, వర్గపరమైన సమస్యలు ఒకవైపు, బోధనా శాస్త్ర అంశాలు, ఉద్యోగిత, దేశాభివృద్ధి వంటి సమస్యలు మరొక వైపు చర్చకు వస్తున్నాయి. ఆంగ్ల మాధ్యమానికి ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు ఉన్న సంబంధాన్ని క్లుప్తంగానైనా పరిశీలించాలి.

మున్సిపల్ యాజమాన్యంలో ఉన్న అన్ని ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్దేశిస్తూ మున్సిపల్ పరిపాలన, అభివృద్ధి మంత్రిత్వశాఖ తాజాగా గత నెల 2న విడుదల చేసిన జిఓ 14 ప్రస్తుత చర్చకు కారణం. అయితే ఆ జిఓ అంతకుముందు అదే మంత్రిత్వశాఖ 2016 అక్టోబర్ 25న ఇచ్చి జిఓ నం.262కు కొనసాగింపు మాత్రమే. ఆంగ్లం నేర్చుకోవడం చాలా ముఖ్యం కావున ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలనేదే ప్రభుత్వ ఆదేశ సారాంశం. ఆంగ్లం నేర్చుకోవడం ముఖ్యమైతే ఆంగ్లం నేర్పాలి. ఆంగ్ల మాధ్యమాన్ని ఎందుకు ప్రవేశపెట్టడం? ఐదు పుటలు నిడివి కలిగిన ఈ ప్రభుత్వాదేశంలో ఎక్కడా ఆంగ్లం నేర్చుకోవడానికి ఆంగ్ల మాధ్యం ఎందుకవసరమో వివరించలేదు. దీనినే మసిపూసి మారేడు కాయచేయడం అంటారు. ప్రభుత్వం విషయం ప్రక్కన పెడితే ఆంగ్ల మాధ్యమాన్ని సమర్ధిస్తున్నవారు కూడా ఆంగ్లం ముఖ్యం కాబట్టి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలంటున్నారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే ఎంత ఆంగ్లం వస్తుందో లెక్క తేల్చిన వారెవరూ లేరుగాని, సరియైన పాఠశాలలో తెలుగు మాధ్యమంలో చదువకున్నవారికి ఆంగ్లం వస్తుందని, పాఠశాల సరిగా లేకపోతే ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నా ఆంగ్లం రాదని మాత్రం ఘంటా పదంగా చెప్పవచ్చు.



రమేష్ పట్నాయక్
అఖిలభారత విద్యాహక్కు వేదిక

2011లో 1వ తరగతి నుంచి ఆంగ్లాన్ని ఒక బోధనా విషయంగా, రెండవ బాషగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వం అందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయుడ్ని మాత్రం నియమించలేదు. ఇప్పుడు ఆంగ్లం నేర్పడానికి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం విచిత్రంగా ఉంది. తెలియని భాషలో తెలియని విషయాలను బోధించే పద్ధతి అశాస్త్రీయమైనదేకాదు ఇది విద్యార్థిపై తీవ్రమైన అనవసరమైన వత్తిడిని కలిగిస్తుంది. విద్యార్థిలో సహజంగా ఉండే ఉత్సుకతను, సృజనాత్మకతను తృంచివేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు ఏ విజ్ఞాన శాస్త్రం నేర్చుకోవడానికైనా, పరాయిభాష నేర్చుకోవడా నికైనా మాతృభాషా మాధ్యమమే సరియైనదని చెప్తుంటే మన రాష్ట్రంలో మాత్రం కొద్దిమంది అందుకు విరుద్ధంగా వాదిస్తు న్నారు. ప్రాథమిక స్థాయిలో మాతృభాషామాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (350ఎ) చెప్పింది. కొఠారి కమీషన్ చెప్పింది. యునెస్కోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర, వర్తమానం ఆసత్యాన్నే చెప్తున్నాయి. వస్తూత్పత్తిలో అగ్రగామిగా వున్న జపాన్ అత్యున్నత స్థాయివరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేస్తూంది. 2010లో భారత ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. ఎవరు చెపితే మన ప్రభుత్వాలు వింటాయో, అంగీకరిస్తాయో తెలియడం లేదు. తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అన్నట్టుంది మున్సిపల్ శాఖా వైఖరి.

ఇంతకీ ఆంగ్లం రావడమంటే ఏమిటి? ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులకు కనీసం రోజువారీ ఆంగ్ల పత్రిక అర్థం అవుతుందా? కాన్వెంట్ పిల్లలకేకాదు, ఆంగ్లమాధ్యమంలో ఇంజనీరింగు పూర్తిచేసిన వారికి కూడా వచ్చే ఆంగ్లం అంతంతమాత్రమే. నిజానికి విద్యార్థులకు ఆంగ్లం అంతగా రావాలని మన పాలకులు కూడా కోరుకోవడంలేదు. మన పాలకులు కోరుతున్న దేమంటే విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించడం నేర్చుకోవాలని మాత్రమే. విద్యార్థులు మంచి సేల్స్ మాన్‌లుగా తయారుకావాలని ప్రభుత్వం కోరుకుంటుంది. సేల్స్‌మాన్‌లు, సేల్స్‌గార్ల్స్ కావడం మంచిదా కాదా అన్న విషయం ప్రక్కన పెడితే, అందుకవసరమైన ఆంగ్లం ఆరు మాసాలలోనే వస్తుంది. ఆంగ్లం నేర్చుకోవడం అంటే ఆంగ్ల సాహిత్య అధ్యయనం కానప్పుడు, వ్యవహారిక సంభాషణే అయినప్పుడు దానికి ఇంత ప్రయత్నం అవసరమా? ఇంతకుముందు ఉటంకించిన 2016 అక్టోబర్ ప్రభుత్వా దేశంలో ఇతర విషయాలు చెప్తూ ఆంగ్లం ఒక వ్యాపారభాష అన్నారు. తెలుగు రాష్ట్రాలలో 99% వ్యాపారం తెలుగు లేదా ఉర్దూలో జరుగుతుంది. ఆంగ్లంలో జరిగే వ్యాపారం చాలా తక్కువ. అయినా ఒక సాహిత్య బాషగా ఆంగ్లాన్ని నేర్చుకోవ డానికి ఒక దశాబ్దంకూడా చాలకపోవచ్చుగాని, వ్యాపారంలో అవసరమైన ఆంగ్లం నేర్చుకోవడానికి ఎంత సమయం కావాలి? ఉన్నత విద్యకు వెళ్ళడానికి ఆంగ్లం అవసరంకదా అంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాలు వివిధ శాస్త్రాలను వివిధ స్థాయిలలో మాతృభాషలలో అందించాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఒకప్పుడు వైద్యవిద్యను కూడా ఉర్దూ మాధ్యమంలో అందించింది. అటువంటప్పుడు తెలుగు మాధ్యమంలో, ఇతర భాషా మాధ్యమాలలో ఉన్నత విద్యాబోధన ఎందుకు సాధ్యంకాదు? ఆ విషయం అలావుంచితే, వివిధ రంగాలలో ఉన్నత విద్యను మాతృ భాషామాధ్యమంలో అమలు చేసుకోగలిగినా ఆంగ్లం నేర్చుకోవడం అవసరమే. అమెరికా వెళ్ళడానికికాదు, మారుమూల గ్రామంలో ఉన్నా ఆంగ్లం నేర్చుకోవడం అవసరమే. ప్రపంచ స్థాయిలో నిరంతరంగా సామాజిక, ప్రకృతి, మానవీయ శాస్త్రాలలో ప్రచురిత

మవుతున్న పుస్తకాలను చదువుకోవాలన్నా, వాటిని తర్జుమా చేయాలన్నా విద్యార్థులందరికీ ఆంగ్లం నేర్పాలి. ఏదేమయినా మన ప్రస్తుత చర్చ ఉన్నత విద్య గురించి కాదు, పాఠశాల విద్య గురించి. పాఠశాల విద్య ఉన్నత విద్యకు పునాది వెయ్యాలి కదా అంటారు. అది వాస్తవమే. కాని పాఠశాల విద్యకు స్వతంత్ర ప్రయోజనాలు కూడా ఉంటాయి. అవి మాతృభాషలో మాత్రమే నెరవేరుతాయి. పాఠశాల విద్య స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించపోవడమే నేడు అనేక సమస్యలకు కారణంగా ఉంది. అందుకే ఆరవ తరగతి నుంచి ఐఐటి పునాది వంటి ప్రకటనలు ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ దురభ్యాసం ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలపై కూడా రుద్దబడింది. ఉన్నత విద్యకు అవసరమైన పునాది ప్రధానంగా ప్రి యూనివర్సిటీ కోర్సు (పియుసి) లో ఉంటుంది. పేరులోనే ఆ అర్థం ఉంది. ప్రస్తుతం ఇది రెండు సంవత్సరాల ఇంటర్ మీడియట్ కోర్స్‌గా ఉంది.

1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆంగ్లం ఒక భాషగా సమర్థంగా నేర్పిస్తే, ఉన్నత విద్యలో విద్యార్థి ఏ మాధ్యమంలోనైనా విద్య సాగించవచ్చు. పాఠశాల స్థాయిలో ఆంగ్లాన్ని ఒక భాషగా బోధించడంలో వైఫల్యమే అసలు సమస్య. పదవ తరగతి వరకు పాఠశాల విద్యలో మాతృభాషా మాధ్యమం, ఆంగ్ల భాషా బోధన ప్రతిపాదిత విషయం. తెలుగు మాధ్యమంలో 6,10 తరగతుల మధ్య బడి మానివేసే వారు 14% అయితే, ఆంగ్ల మాధ్యమంలో 6,10 తరగతుల మధ్య బడి మానివేసే వారు 31% అని తెలుస్తుంది. బాలలపైన ఆంగ్లభాషను రుద్దుతూ మనం అసలుకే ఎసరు పెడుతున్నట్లున్నాం. ఐఐటి కొరకు ఆంగ్ల మాధ్యమం అంటున్నారు. ఐఐటిలలో సీట్లు (9784) పదివేలు కూడా లేవు. కేంద్ర మానవరుల శాఖ 2014లో ప్రచురించిన విద్యా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతిలో ప్రతి సంవత్సరం చేరే బాలలు సుమారు 2 కోట్ల 60 లక్షలమంది. 2 కోట్ల 60 లక్షలమంది బాలలను 10వేల సీట్ల కొరకు పదవతరగతి వరకు అంటే 10 సంవత్సరాలపాటు ఆంగ్ల మాధ్యమంతో వేధించాలా? పదవ తరగతి వరకు మాతృభాషామాధ్యమంలో నడిచే మంచి ప్రమాణాలుగల పాఠశాలలో చదివిన విద్యార్థులు, ఆ పది సంవత్సరాలపాటు వారికి ఆంగ్లం కూడా సరియైన పద్ధతిలో బోధిస్తే రెండు సంవత్సరాలు ఇంటర్‌లో తగిన తర్ఫీదుతో ఐఐటి ప్రవేశ పరీక్ష సులభంగానే రాయగలరు. మాతృభాషా మాధ్యమంలో నేర్చు కున్నవారే గణితం, విజ్ఞాన శాస్త్రాలు సృజనాత్మకంగా అర్థం చేసుకో గలరు. వారే ఆంగ్లాన్ని కూడా బాగా నేర్చుకోగలరు. ఇందుకు బలమైన ఋజువులే ఉన్నాయి. ప్రతి ఇంజనీరింగ్ కళాశాల మంచి ప్రమాణాలతో నడిస్తే ఇంత మెడలువిరిగే పోటీ ఉండేదికాదు. విద్యా సంస్థను ప్రతిభా వంతంగా నడపడానికి బదులు కొన్ని ప్రతిభావంతమైన విద్యా సంస్థలను నడపడంలోనే ద్వంద్వ విధానం ఉంది.

ఆంగ్లం వస్తే ఉద్యోగాలు వస్తాయని గట్టిగా వాదిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఆంగ్లోపాధ్యాయ ఉద్యోగం, కొన్ని అధ్యాపక ఉద్యోగాలు తప్ప ఏ ప్రభుత్వ ఉద్యోగం చేయడానికి నిజానికి ఆంగ్లం అవసరం లేదు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వ కార్యకలాపాలు, చట్టసభల, న్యాయస్థానాల వ్యవహారాలు ప్రజల భాషలలోనే ఉండాలి. అలా జరగడం లేదు. వైపరీత్యమేమంటే ప్రభుత్వ కార్యకలాపాలు, చట్ట సభల, న్యాయస్థానాల వ్యవహారాలు ప్రజల భాషలలో జరపడానికి బదులు ప్రజలందరికీ ఆంగ్లం నేర్పుతామంటున్నారు. ఏ ప్రభుత్వ లేదా ప్రైవేట్ పరిశ్రమలో పనిచేయడానికైనా ఆ పరిశ్రమకు ప్రత్యేకమైన నైపుణ్యం అవసరం అవుతుందిగాని ఆంగ్లం కాదు. మరి ఈ ఆంగ్ల ప్రాధాన్యత ఎక్కడి నుంచి వచ్చింది? జవాబు విదేశీ ఉద్యోగాలు! అమెరికాలో 2010 నుండి 2014 వరకు సంవత్సరానికి వచ్చిన ఉద్యోగాలు సరాసరిన 68వేలు మాత్రమే. ట్రంప్ పుణ్యమా అని ఈ ఉద్యోగాలు కూడా ఇక దొరకకపోవచ్చు. ప్రతి సంవత్సరం లేబర్ మార్కెట్‌కు వస్తున్న 225 లక్షలమంది యువతకు అమెరికాలోనూ మరియు ఇతర దేశాలలోనూ దొరికే కొన్ని పదుల వేల ఉద్యోగాలు ఏమి లెక్కలోకి వస్తాయి? 2008 వరకు ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి వరకు మాతృభాషా మాధ్యమాన్ని అమలుచేస్తూ ఆంగ్లాన్ని ఒక పాఠ్య విషయంగా బోధించడం జరుగుతూ ఉండేది. ప్రైవేట్‌ను నియంత్రించడానికి బదులు ప్రభుత్వం ప్రైవేట్‌ను అనుసరిస్తుంది. ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకోవడం ఎంతైనా అవసరం. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా మాతృభాషామాధ్యమాన్ని అమలు చేయాలి.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)


ఫారం IV

## ఐక్య ఉపాధ్యాయ

### యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్

| | |
|---|---|
| ప్రచురణ స్థలం | : విజయవాడ |
| ప్రచురణ కాలం | : మాసపత్రిక |
| ముద్రాపకుని పేరు | : **పి.బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : 27-31-11, చెన్నుపాటి భవన్<br>పాలపర్తి వారి వీధి,<br>రాఘవయ్యపార్క్ దగ్గర, జయవాడ-02 |
| ప్రచురణకర్త పేరు | : **పి.బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : పైన తెలిపినదే |
| సంపాదకుడు | : **ఎన్.కుమార్‌రాజా** |
| చిరునామా | : పైన తెలిపినదే |
| యాజమాన్యము | : పత్రిక ఆస్తులన్నీ **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**పి.బాబురెడ్డి** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్థములని పేర్కొనుచున్నాను.

పి. బాబురెడ్డి

(సం॥) **పి.బాబురెడ్డి**

ప్రచురణకర్త

# ఉపాధ్యాయుడికి ప్రశాంతత కావాలి



సివి కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

*లక్ష్మీపతి మాస్టారు క్యారియర్ తీసుకొని బస్సు ఎక్కాడు. ప్రతిరోజు ముప్పై కిలోమీటర్లు బస్సులో ప్రయాణంచేసి బడికి వెళ్ళాలి. బడికి చేరుకొనేటప్పటికి ఒక్కోరోజు పది నిమిషాలు ఆలస్యమవుతూ ఉంటుంది. ఈ రోజు కూడా ఆలస్యమయ్యేలా ఉంది. ఆలస్యం అయినప్పు డల్లా హెడ్మాష్టరుకు ఏదోఒక కారణం చెప్పడం అవమానంగా ఉంది. పైగా బయోమెట్రిక్ హాజరు మరింత ఒత్తిడి కలిగిస్తున్నది.*

*తాను కష్టపడి చదువుచెబుతాడు. అయినా అప్పుడప్పుడు బడికి ఆలస్యంగా రావడం బాధగా ఉంటుంది. ఈ బస్సుకు ముందు మరో బస్సులేదు. కాలేజీకొచ్చిన పిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు, జబ్బుతో ఉన్న భార్య, తప్పనిసరియై టౌన్లో సంసారం పెట్టాడు. ఇప్పటివరకు ఎక్కడ ఉద్యోగం చేస్తుంటే ఆ ఊళ్లోనే కాపురం ఉండేవాడు. ఒక్క నిమిషం కూడా బడికి ఆలస్యంగా వెళ్ళేవాడుకాదు. ఇప్పుడు ఇలా తలవంచుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఇలా ఆలోచిస్తూ బస్సు దిగి బడిలో అడుగుపెట్టాడు లక్ష్మీపతి. 5 నిమిషాలు లేటు. నేరుగా ఆఫీసు రూమ్‌కు వెళ్ళాడు. టేబుల్‌పై అటెండెన్స్ రిజిష్టరు లేదు.*

*తనకు ఫస్టు పీరియడు క్లాసుంది. కాస్‌రూమ్‌కు వెళ్ళాడు. క్లాసులో హెడ్మాష్టరు కూర్చుని ఉన్నాడు. చెయ్యెత్తి విష్ చేశాడు. ప్రతిగా హెడ్మాష్టర్ తలూపి క్లాసు తీసుకోండి అంటూ బయటికి వచ్చాడు. పిల్లల ముందు తలకొట్టేసినట్లయింది. అన్యమనస్కంగానే క్లాసులో పాఠం చెప్పాడు. లక్ష్మీపతి ఆరోజంతా ఏదో పోగొట్టు కొట్టుకున్నట్లుగా బాధపడుతూనే ఉన్నాడు.*

ఇది ఒక సిన్సియర్ టీచర్‌కు వచ్చిన పరిస్థితి. హెడ్మాష్టరు కూడా ఆయన్ను ఒక మాట అనలేదు. కాని హెడ్మాష్టరు తన డ్యూటీ తాను చేయాలి గదా! చట్ట ప్రకారం బడిని నడపాలిగదా! అతి సాధారణమైన ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? లక్ష్మీపతికి ఇబ్బందులు ఉన్నాయి నిజమే. కాని ఎల్లకాలం సర్దుబాటు సాధ్యం కాదు గదా! లక్ష్మీపతి సిన్సియర్ టీచర్‌గాబట్టి హెడ్మాష్టరు ఏమీ అనలేకున్నాడు.

ఇటువంటి చిన్న విషయాలే ఒక టీచర్‌కు ఒక ప్రధానోపాధ్యాయుడికి సమస్యగా మారి మానసికంగా ఇబ్బంది పెడుతూ ఉంటే యుద్ధ వాతావరణాన్ని తలపించే తగువులతో, సమస్యలతో ఉండే పాఠశాలల్లో టీచర్లు ఎలా పాఠాలు చెబుతారు? ఆ స్కూలు వాతావరణం ప్రశాంతంగా ఎలా ఉంటుంది?

టీచింగ్ నోట్స్‌లు, ప్రోగ్రెసివ్ కార్డులు, మార్కుల రిజిష్టర్లు, సిలబస్, రిజల్టు వంటి విషయాలపై అధికారుల వత్తిళ్ళు ఒకవైపు.

అన్యాయం జరిగిందంటూ, అగౌరవం జరిగిందంటూ పెత్తనం సహించం అంటూ వర్క్‌లోడు ఎక్కువైందంటూ, లీవులంటూ, ఇంక్రిమెంట్లు అంటూ అరియర్స్ అంటూ టీచర్ల ఫిర్యాదులు చర్చలు మరోవైపు.

కొత్త పుస్తకాలు, తెలియని పాఠ్యాంశాలు, కొత్త బోధనా పద్ధతులు, ట్రైనింగ్‌లు ఇంకోవైపు.

హెడ్మాష్టరు టీచర్ల మధ్య విభేదాలు, టీచర్ల మధ్య తగువులు, యూనియన్ల విభేదాలు, ఇంతింత జీతాలు తీసుకొంటూ – అంటూ టీచర్లపైన గ్రామస్థుల గుర్రు, ప్రశాంతత లేని ఇలాంటి వాతావరణం లో టీచర్లు పిల్లలకు ఎలా పాఠాలు చెప్పగలరు. ఎలా ప్రశాంతంగా ఉండగలరు.? ఎలా ప్రశాంతంగా ఆలోచించగలరు?

టీచర్ల పనికి ఇతరుల పనికి చాలా తేడా ఉంది. టీచర్ల పని మనస్సుకు సంబంధించినది. జ్ఞానానికి సంబంధించినది. జ్ఞానం అనేది ప్రశాంత వాతావరణంలోనే వికసిస్తుంది. వ్యాపిస్తుంది. టీచర్ల మానసిక ఆందోళన, కోపతాపాలు, పగ ద్వేషం, మానసిక వత్తిడి తన బోధనపై ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావం పిల్లలపైనా పడుతుంది.

**ఉపాధ్యాయుడికి రెండు లక్షణాలు తప్పనిసరిగా ఉండాలి.**

1. ఎల్లప్పుడు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోగలగడం
2. నిత్య విద్యార్థిగా నిరంతరం పుస్తకాలు చదువుతూ ఉండడం

ఉపాధ్యాయుడు బడి పిల్లలతో నిరంతరం సంబంధం తెగి పోకుండా చూసుకోవాలి. ఒకటి రెండు రోజులు ఆ సంబంధం తెగిపోయినా అంతా కొత్తగా ఉంటుంది. పిల్లలకు బోధించాల్సిన అంశాలపైన కూడా స్పష్టత కొరవడుతుంది.

చేయాల్సిన అదనపు పనుల వలన కూడా ఉపాధ్యాయుడి మనస్సు పక్కకు మళ్ళుతుంది. బోధనపై ఉండాల్సిన ఏకాగ్రత దెబ్బతింటుంది.

జనాభా లెక్కలు, పశుగణన, ఆర్థిక గణన, ఓటర్ల నమోదు, ఎలక్షన్లు, మీటింగులు, శిక్షణలు, మధ్యాహ్న భోజనపు లెక్కలు, జీతాల బిల్లులు, నిరంతరం పిల్లల వివరాలు, అభివృద్ధి నమోదు, పరీక్షలు, ఆఫీసు పనులు, తనిఖీలు చదువులు చెప్పే టీచర్లకు చికాకు కల్గిస్తాయి. పిల్లలతో నిరంతరం ఉండాల్సిన బంధాన్ని తెగొట్టి దూరం పెంచు తాయి. ఒకరిద్దరు ఉపాధ్యాయులున్న చోట పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతుంది. ఐదు క్లాసులు, ప్రతి క్లాసుకు నలుగైదు సబ్జెక్టులు ఎలా సాధ్యమవుతుంది ? టీచర్ ఇబ్బందుల్ని పట్టించుకొనే నాథుడు ఉండడు. బడిని కన్నెత్తిచూసే తీరిక ఎవరికీ ఉండదు.

మోయలేని భారాన్ని తలకెత్తి నడవడమంటే నడవలేక నడిచినట్లూ నటిస్తూ ఉంటారు. ఆ బరువును కిందికి దించి దానిమీదే కూర్చొని విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు.

**టీచర్లు బడిని సంతోషంగా మార్చుకోవాలి :** టీచర్లూ పిల్లలూ బడికి రాకతప్పదు. బడి ఒక పిల్లల సమాజం. ఆ సమాజానికి రాజు లాంటి వాడు టీచరు. గురువు నాయకుడూ, న్యాయమూర్తి అంతా టీచరే. పాఠం మాత్రమే చెప్పడం, కాపలా కాయడం అనే రెండు పనులకు మాత్రమే టీచర్ పరిమితమైతే పిల్లలు, టీచరూ ఇద్దరూ ఆనందాన్ని కోల్పోతారు.

టీచరూ పిల్లల మధ్య మానవీయ సంబంధాలు చాలా ముఖ్యం. బడి ఒక కుటుంబంగా మారిపోవాలి. లేకపోతే బడి ఇద్దరికీ జైలే. అతి కష్టంగా, భారంగా బడిలో ఉండాల్సి వస్తుంది. ఇది మనస్సు మీద ప్రభావం చూపిస్తుంది. శారీరక మానసిక ఆరోగ్యాలు చెడి పోతాయి.

టీచర్ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే దానికి తగినట్లు బడిని మార్చుకోక తప్పదు. ఇందుకు ప్రాథమికంగా కావాల్సింది పిల్లలపై ప్రేమ. పిల్లలతో స్నేహం.



# తరగతి గదిలో తల్లి

సింగమనేని నారాయణ

తరగతి గదిలోకి అడుగుపెట్టిన ఆ కొత్త ఉపాధ్యాయుడివైపు ఆసక్తిగా చూస్తున్నారు పిల్లలందరూ! ఎర్రగా, పొడుగ్గా, ముప్పయ్యేళ్లు మించని అతడిని అందరూ కుతూహలంగా గమనిస్తున్నారు... కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడి పట్ల సహజంగా పిల్లలకు కలిగే ఉత్సుకత వాళ్ళ ముఖాల్లో కన్పిస్తోంది. పాత టీచర్ సుశీలమ్మ పది రోజుల క్రితం బదిలీకాగా, ఆ స్థానంలో వచ్చి ఆ రోజే స్కూల్లోకి అడుగు పెట్టినాడు ఆయన!

ఏడో తరగతి గది అది. అరవైమందికి పైగా పిల్లలున్నారు. ఆ తరగతిలో! అందునా 30మందికి పైగా ఆడపిల్లలున్నారు! ఆ పల్లెటూరి హైస్కూల్లో ఒక తరగతిలో ఈ మాత్రం పిల్లలుండటం, అందులో సగంమంది ఆడ పిల్లలుండటం, అతనికి చాలా ముచ్చటగా ఉంది... ఈ మధ్యకాలంలో మగపిల్లల్తోపాటు, అంతకంటే ఎక్కువగా కూడానూ, ఆడ పిల్లలు చదువుకోవడం, మగపిల్లలకంటే బాగా రాణించటం, దేశమంతా గమనిస్తూనే ఉంది.

కొత్తగా వచ్చిన ఆ ఉపాధ్యాయుడు, లేచి నిలబడ్డ పిల్లలందర్నీ కూర్చోమని చెప్పి, "నా పేరు ప్రభాకరం! ఇంతకు మునుపు హంపాపురంలో నాలుగేళ్ళు పనిచేసినాను. మీ టీచర్ సుశీలమ్మగారి స్థానంలోకి నన్ను బదిలీ చేసినారు. ఆమెలాగే నేనూ మీకు తెలుగు పాఠాలు బోధిస్తాను" అంటూ తన్ను తాను పరిచయం చేసుకున్నాడు.

పిల్లలంతా నిశ్శబ్దంగా చూస్తున్నారతని వైపు. తన్ను తాను అతడు పరిచయం చేసుకున్న తీరులోనే ఒక కొత్తదనం ఉందనిపించింది వాళ్ళకు. సుశీలమ్మ మొహంలా చిర్రుబుర్రులాడుతూ కాకుండా, చాలా ప్రశాంతంగా, ప్రసన్నంగా కన్పిస్తోంది అతని ముఖం!

"ముందు మీ అందరి పేర్లూ వరుసగా నాకు చెప్పండి..." అంటూ మొదటి వరుసలో కూచున్న ఒక అమ్మాయిని లేపి, "నీ పేరేమిటమ్మా" అన్నాడు సౌమ్యంగా.

ఆ అమ్మాయి ఉత్సాహంగా "సుభాషిణి సార్" అంది. ఆ క్రమంలో వరుసగా అందరూ తమ పేర్లు వినిపించారు అతడికి.

పరిచయాలు పూర్తయ్యాక "సుభాషిణీ! మొదటగా నిన్ను కొన్ని ప్రశ్నలడిగి పాఠం ప్రారంభిస్తాను" అన్నాడు.

సుభాషిణి లేచి నిలబడింది. ఏ ప్రశ్నలడుగుతాడా అని పిల్లలంతా విప్పారిన కళ్ళతో నిశ్శబ్దంగా చూస్తున్నారు.!

"ఈ పాఠం కేవలం పరిచయ పాఠము. గాభరా పడకుండా మాట్లాడండి. ఇప్పుడు మనం మాట్లాడే భాషనేమంటారు" అని అడుగుతూ ఆ అమ్మాయికి దగ్గరగా వచ్చాడతను.

"ఓస్ ఇంతేనా" అన్నట్లు "తెలుగుభాష సార్" ఠకీమని జవాబు చెప్పింది ఆ అమ్మాయి.

"సరే! మనం మాట్లాడుకొనే ఈ భాషకు మరోపేరు కూడా ఉంది. చెప్పు చూద్దాం" అన్నాడతడు.

సుభాషిణి క్షణం ఆలోచించి "ఆంధ్రభాష సార్" అంది.

"సరిగానే చెప్పినావు. అయితే ఇంకోపేరు కూడా చెప్పగలవా, ఆలోచించు" అన్నాడు చిర్నగవుతో.

సుభాషిణి ఆలోచిస్తూ నిలబడిపోయింది.

"రమణా! నువ్వు చెప్పగలవా" అంటూ మరో విద్యార్థిని అడిగాడు. రమణ లేచి నిలబడినాడు. ఇంకో పేరేమిటబ్బా అంటూ ఆలోచనలో పడిపోయాడు.

"ఎవరైనా చెప్పగలరా?"

రెండో వరుసలో కూచున్న 'ఆశా' లేచి నిలబడి "మాతృభాష అని కూడా అంటారు సార్' అంది విజయోత్సాహంతో.

అతడు మెచ్చుకోలుగా చూస్తూ "చాలా చక్కగా కనిపెట్టేశావమ్మా! మన తెలుగు భాషను మాతృభాష అని కూడా మనం చెప్పవచ్చన్న మాట. సరేనా.." అన్నాడు. అవునన్నట్లు పిల్లలందరూ తలాడించారు.

"సరే, మాతృభాష అన్నమాటకు అర్థం చెప్పండి చూద్దాం"

"తల్లిభాష సార్" అని దాదాపు అందరూ ముక్తకంఠంతో చెప్పేశారు.

"మాతృభాష అంటే తల్లిభాష అని మీరంతా ఒప్పేసుకున్నట్టే గదా! అయితే నాకో అనుమానం! తల్లిభాష అనే మనం ఎందుకు పిలవాలి? 'తండ్రిభాష' 'అక్కభాష' అనైనా అనొచ్చుగదా! తల్లిభాషే అని ఎందుకు అంటున్నాం చెప్పండి చూద్దాం'' అనడిగాడు ప్రభాకరం.

పిల్లలంతా మళ్లీ ఆలోచనలో పడిపోయారు.

"కృష్ణవేణీ! నువ్వు చెప్పు చూద్దాం"

ఆ పిల్ల సిగ్గుపడుతూ నిల్చుంది. 'తెలీదు సార్' అంది. పక్కనున్న పిల్ల నేను చెబుతా సార్ అంటూ లేచి నిలబడి "అమ్మదగ్గరే మొట్ట మొదట మాటలు నేర్చుకుంటాం గాబట్టి... అమ్మదగ్గరే పెరుగుతాం కాబట్టి" అంది.

'చాలా చక్కని సమాధానం' అంటూ మెచ్చుకోలుగా, ఆ అమ్మాయి తలనిమిరి, "మనమంతా చిన్నప్పుడు తల్లి ఆలనా, పాలనా, లాలనలతో పెరుగుతాం కదా! అందువల్ల మొదట తల్లి నోటి నుండే మనం భాషను నేర్చుకుంటాం. కాబట్టే మనం మాట్లాడే భాషను మాతృభాష అంటాం. అవునా! మనమే కాదు, ప్రపంచంలో అన్ని భాషలు మాట్లాడే వాళ్ళూ, తమ భాషను 'మాతృభాషే' అంటారు" అన్నాడు వివరిస్తున్న ధోరణిలో.

'ఔనౌను' అన్నట్టు పిల్లలంతా తలాడించారు.

"కాబట్టి మనం మొదట ఎవరికి రుణపడి ఉండాలి"?

"అమ్మకే, అమ్మకే," పిల్లలంతా ముక్తకంఠంతో నినదించారు. ప్రభాకరం ముఖం ప్రపుల్లమయింది.

"మీరంతా జాగ్రత్తగా గుర్తుతెచ్చు కోండి.... తల్లి తన పిల్లల్ని ఎలా సాకి సంరక్షిస్తుందో, పుట్టిన శిశువును ఎంత పొందికగా, ఎంత ఒద్దికగా, ఎంత సున్నితంగా కాపాడుతుందో! ముఖ్యంగా తల్లి పసిపిల్లలకు స్నానం చేయించడం మీరెవరైనా పరిశీలనగా గమనించారా!" అడిగాడు ప్రభాకరం.



"చూసినాం సార్" అన్నాడు రవి అనే అబ్బాయి.

"అయితే లేచి చెప్పు చూద్దాం... అందరూ వింటారు" అని ప్రశ్నిం చేసరికి ఎలా చెప్పాలో తెలియక నిల్చుండిపోయాడు రవి.

"నేను చెబుతా సార్" లేచి నిల్చుంది సుభాషిణి.

"చెప్పమ్మా" అన్నాడు ఆ పిల్లవైపు లాలనగా చూస్తూ.

"అమ్మ కాళ్ళు చాపి, కాళ్ళమీద బోర్లా పడుకోబెడుతుంది సార్, దోసిళ్ళతో నీళ్ళు తీసుకొని తలమీద, వీపుమీద, కాళ్ళమీదా మెల్లగా తడుతుంది సార్. శనగపిండితో తల రద్దుతుంది సర్. కాళ్ళూ చేతులూ లాగి తోముతుంది సార్. నోట్లో వేలు పెట్టి నాలుక మీదున్న గల్లను తీసేస్తుంది సార్. ముక్కును అదిమి చీమిడి తీస్తుంది సార్...." ఇలా సాన్నఘట్టాన్ని తన్మయంతో వివరిస్తోంది సుభాషిణి. తన తల్లి రోజూ తన తమ్ముడికి స్నానం చేయించే సన్నివేశాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ  చెబుతూంటే పిల్లలందరూ పులకించిపోతూ వింటున్నారు.

"అంటే ప్రతి చిన్న పని నుండి తల్లి, తన పిల్లలకు ఎన్నెన్నో పనులు చేసి పెడుతుంది. పిల్లల్ని ఇలా జాగ్రత్తగా పెంచి పెద్ద చేయటంలో తండ్రి పాత్ర ఏ మేరకు ఉందో మీరెప్పుడైనా ఆలోచించారా?" పిల్లలంతా ఒకరి ముఖాలు ఒకరు ప్రశ్నార్థకంగా చూసుకున్నారు.

వాళ్ళ భావాలు అర్థమై "సరే, నేను కొన్ని ప్రశ్నలడుగుతాను జవాబులు చెప్పండి" అన్నాడు ప్రభాకరం. పిల్లలు తలలూపినారు.

"చాలా చిన్న ప్రశ్నలే! మీ నాన్న మీకెప్పుడైనా, స్నానాలు చేయించి, బట్టలు తొడిగి, తల దువ్వినాడా?"

పిల్లలు ఇదేం ప్రశ్న అనుకున్నారేమో, నాన్న ఎందుకు చేస్తాడను కున్నారేమో, "లేదు సార్" అన్నారు.

"మీ ముడ్డి ఎప్పుడైనా కడిగినాడా"

'ఛీ!ఛీ!' అన్నట్లు మొహాలు పెట్టి "అబ్బే...." అన్నారు.

"పోనీ, మిమ్మల్ని చంకలో కూచుండపెట్టుకొని, అన్నం ముద్దలు తినిపించినాడా?"

ఏమిటి సారు ఇలాంటి అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నాడనిపించిం దేమో "ఎప్పుడూ చేయలేదు గదా" అన్నారు.

"మీకు ఊయల ఊపినాడా"

"లేదు సార్"

"మీకు జ్వరం వస్తే మీ పక్కన కూచుని రాత్రిళ్ళు నిద్ర మేల్కొన్నాడా?"

"లేనే లేదు సార్"

"మీరు బయటకెళ్తే మీరొచ్చేదాకా మీకోసం ఎదురు చూస్తూ మీ నాన్న మీకెప్పుడైనా కనిపించాడా?"

"అయ్యో, లేదే"

"సరే, మీ జవాబులన్నీ నిజమైనవే! అయితే ఈ పనులన్నీ మీకు చేసి పెడుతున్నది ఎవర్రా?" పిల్లల ముఖాల ను ప్రేమగా చూపులతో స్పర్శిస్తూ అడిగాడాయన.

"అమ్మే! మా అమ్మే" అంటూ గది మ్రోగేట్లు పిల్లలంతా గట్టిగా అరిచినారు.

"మా నాన్న అసలు ఇంట్లోనే ఉండడు సార్" అని కంప్లయింట్ చేసింది ఓ అమ్మాయి.

"మా పనీ, ఇంటిపనీ, అంతా మా అమ్మే చేస్తుంది సార్! ఇంటి పని కాగానే తోట దగ్గరకు వెళ్తుంది సార్" అన్నాడు ఓ అబ్బాయి.

సుభాషిణికైతే తన ఇల్లే గుర్తుకొస్తోంది. తన అమ్మే గుర్తుకొస్తోంది. పొద్దున, బాగా తెల్లారకముందే నిద్రలేస్తుంది అమ్మ. పాలు పితుకు తుంది.  ఇల్లంతా కసువులు ఊడుస్తుంది. అంట్లన్నీ తోముతుంది. ఇల్లంతా సర్దుతుంది. కాఫీలు చేసి ఇస్తుంది. నాన్న బయట వసారాలో కూచుని అన్నిటికీ ఆర్డర్లు వేస్తుంటాడు. తాగిన కాఫీ గ్లాసును కూడా పక్కకు పెట్టడు. తనకూ తమ్ముడికి స్నానాలు చేయిస్తుంది. బట్టలు వేస్తుంది. వంటచేసి వడ్డించి తన్ను బడికి పంపించేదాకా అమ్మకు ఒకటే హడావుడి. అన్నీ గుర్తు తెచ్చుకుంటోంది సుభాషిణి.

"మీకు ఎన్నెన్నో పనులు చేసిపెట్టే అమ్మంటే మీకందరికీ ఇష్టమే గదా, మాతృభాష అంటే ఎంత ఇష్టమో తల్లి అంటే కూడా అంతే ఇష్టం ఉండాలి." ప్రభాకరం పిల్లల్ని ప్రశ్నిస్తున్నాడు.

"అమ్మంటే ఎవరికి ఇష్టం ఉండదు?" ఆలోచనల్లోంచి బయట పడుతూ గట్టిగా అనేసింది సుభాషిణి.

పిల్లలంతా 'అమ్మంటే మాకిష్టం' అన్నారు గట్టిగానే.

"రవీ, నువ్వు లేచి నిలబడు' అన్నాడు ప్రభాకరం.

రవి లేచి నిలబడినాడు.... తన్ను పేరు పెట్టి పిల్చినందుకు సంబర పడిపోయినాడు రవి. సుశీల మేడం అయితే ఎప్పుడూ రేయ్, వోయ్ అని పిలుస్తుందేగాని పేరు పెట్టి పిలవదు. కోపం వచ్చిననాడైతే గాడిదా, వెధవా, ఫూల్ అంటూ ఒకటే తిట్లు. అవి చాలక బెత్తాలతో దెబ్బలు. ఈ సార్ ప్రేమగా పేరుతో పిలుస్తున్నాడు. చేతిలో బెత్తమే లేదు. రవికి హాయి అనిపించింది.

ప్రభాకరం రవి దగ్గరగా వచ్చి "రవీ! నువ్వు అన్నందేంట్లో తింటావ్" అనడిగడు.

"కంచంలో సార్"

"తిన్న తర్వాత ఏం చేస్తావ్"

ఇదేమిటి సార్ ఇలాంటి ప్రశ్నలు వేస్తున్నాడనుకుంటూ, "చేయి

కడుక్కుంటాను సార్" అన్నాడు.

"ఆ తర్వాత"

"మూతి తుడుచుకుంటాను సార్"

"ఆ తర్వాత"

"కంచం ముందునుంచీ లేచి వస్తాను"

"అయితే నీ కంచం ఎవరు కడుగుతారు?"

"మా అమ్మ కడుగుతుంది సార్"

"సరే! నువ్వు కూచో" అని, "భారతీ! నువ్వు లేచి నిల్చో" అంటూ ఆ పిల్ల దగ్గరకు నడిచాడు.



"భారతీ! నువ్వు అన్నం తిన్న తర్వాత ఏం చేస్తావ్" అనడిగాడు.

"చేతులు కడుక్కుంటాను"

"అది సరే, ఆ తర్వాత"

"నేను తిన్న కంచం కడిగి బోర్లిస్తాను" అంది చాలా సహజంగా.

"ఇప్పుడు చెప్పండి! రవి చేసిన పని సరైనదా? భారతి చేసిన పని సరైనదా' అని ప్రభాకరం వేసిన ప్రశ్నకు "భారతి చేసిన పనే సరైంది సార్" అన్నారు చాలామంది పిల్లలు. కొంతమంది మగపిల్లలకు ఇది నచ్చినట్లు లేదు. మౌనంగా ఉండిపోయారు.

"మగ పిల్లలందరూ తమ కంచాల్ని తాము కడగరు. ఆడ పిల్లల యితే తాము తిన్న కంచాల్ని తామే శుభ్రంగా కడిగేస్తారు అవునా?"అని తేల్చి చెప్పాడు ప్రభాకరం.

"అవును సార్" అన్నారు ఆడ పిల్లలు మరీ గట్టిగా.

"ఇందాక మీరంతా మీ అమ్మ చేసే పనులు మీ కిష్టం అన్నారు కదా! మరి మీ అమ్మ కంచాలు కడిగే పనిని మీరెందుకు చేయకూడదు?"

మగపిల్లలు గుసగుసలు పోతున్నారు. ఉపాధ్యాయుడు చెప్పే సంగతులు కొత్తగా అనిపిస్తున్నాయి వాళ్ళకు.

"అవును సార్"

"తాము తిన్న కంచాల్ని తామే కడుక్కోవటం మంచి పని అని మీరు ఒప్పుకుంటారా, చెప్పండి"

"ఒప్పుకుంటాం సార్" మగ పిల్లలు గొంతు కలిపారు.

"అయితే రేపట్నుంచీ మీ కంచాలు కడిగే పని మీరే చేయాలి. అలా అయితే మీ అమ్మంటే మీకిష్టం"

"చేస్తాం సార్"

"నిజంగా"

"నిజంగా సార్"

"అంతే కాదు. మీ అమ్మ చేసే పనులన్నీ మీరు కూడా చేయటం అలవాటు చేసుకోవాలి. మీ అమ్మపట్ల మీకు గల ప్రేమను ప్రకటించు కోవాలి"

"అలాగే సార్" అన్నారు మగపిల్లలందరూ.

"అమ్మచేసే పనులన్నీ ఎవరు చేస్తారో వాళ్ళే మంచి పిల్లలు! వాళ్ళే గొప్పవాళ్ళు. అప్పుడు మీ అమ్మ మిమ్మల్ని మరింత ప్రేమిస్తుంది. ఆడ పిల్లలు తల్లి చేసే పనులన్నీ చేస్తారు గాబట్టి ఆడపిల్లలే మీకంటే మంచి వాళ్ళు" అంటూ నచ్చచెప్పే ధోరణిలో మాట్లాడుతున్నాడు ప్రభాకరం.

ఆ చిన్న వయసులోనే మగ పిల్లల అహం దెబ్బదిన్నదేమో, "లేదు సార్, మేము కూడా మంచి వాళ్ళమే" అన్నారు.

"అయితే మీరుకూడా ఆడ పిల్లలు చేసే పనులన్నీ చేసి మీ మంచి తనం నిరూపించు కోవాలి. చేస్తారా మరి?"

"చేస్తాం సార్"

"అయితే వినండి! ఇప్పటినుండీ మీరు, మీ పనులకు ఇంట్లో ఆడవాళ్ళ మీద ఆధారపడకూడదు. మీ పనులన్నీ మీరే చేసుకోవాలి. మీ పరువులు మీరే పరచు కోవాలి. నిద్రలేవగానే మీరే చుట్టి పెట్టాలి. పొద్దునే పరక తీసుకొని, ఇల్లంతా కసువులు ఊడ్చాలి".

మగ పిల్లలకు కసువు వూడ్చటం మింగుడు పడిపట్లు లేదు. మౌనంగా ఉండిపోయారు. ఆడ పిల్లలు కిలకిలా నవ్వేస్తున్నారు.

"ఏం ఆ పని తప్పా? ఇంటిపనిలో ఆడపని, మగపని అని వేర్వేరుగా చూడకూడదు. ఇంతకాలమూ ఆడవాళ్ళే పరకపట్టి కసువు వూడ్చటం చూసి చూసి ఇది ఆడపని అని అనుకుని ఉంటారు. ఇంటిని శుభ్ర పరచుకోవటం అనేది అందరి పని! మీ తల్లి చేసే పనులన్నీ మీకిష్టమే అన్నారు కదా! అమ్మచేసే ఈ పనిని మీరెందుకు చెయ్యకూడదు"

"చేస్తాం సార్, రేపట్నుంచీ ఇంట్లో కసువు మేమే వూడుస్తాం" అన్నారు మగపిల్లలు.

"వెరీగుడ్! చాలా మంచి పిల్లలవుతారు మీరు. ఆడ పిల్లలాగే మీరు కూడా ఇంటి పనిలో భాగస్వాములు కావాలి. అంట్లు తోమడం నేర్చుకోవాలి. అన్నం వండటం నేర్చుకోవాలి. బట్టలుతకడం అలవాటు చేసుకోవాలి. అన్ని పనుల్లోనూ, మీ తల్లికి సాయంగా ఉండి ఆమె మెప్పుపొందాలి. మీ పనుల భారాన్ని మీ అమ్మ మీదో, మీ అక్కమీదో, మీ చెల్లిమీదో వేయకూడదు. అప్పుడే మీరు సంస్కారవంతమైన పిల్లలౌతారు." ఇలా ప్రభాకరం చెబుతుంటే పిల్లల మనసుల్లో కొత్త తలుపులు తెరుచుకుంటున్నాయి.

"అన్ని పనులూ ఇక మేమే చేస్తాం సార్" అన్నారు మగ పిల్లలంతా.

"ఇలా చేస్తే మిమ్మల్ని మీ తల్లి మరింత బాగా ప్రేమిస్తుంది. ఆడ పిల్లలు కూడా మిమ్మల్ని గౌరవంగా చూస్తారు. అంతేకాదు, మీరు కూడా ఆడపిల్లల్ని తక్కువ చూపు చూడకుండా సమానంగా చూస్తారు" అంటుండగా, పిరియడ్ పూర్తయినట్లు బెల్లుకొట్టిన శబ్దం వినిపించింది.

"రేపు మళ్లీ వస్తాను, మరిన్ని విషయాలు మాట్లాడుకుందాం! ఇది కూడా పాఠమే సుమా!" అని చిరునవ్వుతో పిల్లల్ని పలకరిస్తూ గది నుండి బయటకు నడిచాడు ప్రభాకరం.

**(నీకు నాకు మధ్య నిశీధి కథల పుస్తకం నుండి ఎంపిక చేసిన కథ)**

# విద్యా రంగంలో పరీక్షల గందరగోళం?

విద్యారంగంలో ప్రభుత్వ విధానాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను గందరగోళపరుస్తూ , ఉపాధ్యాయులను తీవ్ర మానసిక వత్తిడికి గురి చేస్తున్నాయి. విద్యార్థి సామర్థ్యాలను అంచనా వేసేందుకు నిర్వహించే పరీక్షలు వారి ప్రతిభకు పదును పెట్టేలా ఉండాలి. కానీ రాష్ట్రంలో అమలవుతున్న విద్యావిధానాలు మేలు చేసేవిగా లేవని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సిసిఈ విధానాన్ని నూతనంగా ఈ విద్యా సంవత్సర నుంచి అమలు చేస్తున్న పాఠశాల విద్యాశాఖ ముందస్తు షెడ్యూల్ అమలు చేయకపోవడంతో ప్రణాళికలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గందరగోళంలో ఉన్నారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, మార్కుల విభజన, గ్రేడులు వంటివి అప్పటికప్పుడు చేయాల్సిరావడంతో ఉపాధ్యాయులపై తీవ్రవత్తిడితో కూడిన పనిభారం పడుతోంది. దీనితోడు విద్యార్థులకు ప్రయోజనం లేని విధానాలు అమలు చేయడంపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు.

ప్రస్తుతం విద్యార్థులకు ఫార్మేటివ్ -4 పరీక్షలు ఫిబ్రవరి చివరి వారంలో జరిగాయి. అనంతరం వెంటనే మార్చి 6 నుంచి 18 వతేదీ వరకూ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఇచ్చారు. ఫార్మేటివ్ మరియు సమ్మేటివ్ పరీక్షల మధ్య కనీస వ్యవధి విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర వత్తిడికి గురి అయ్యారు. విద్యాశాఖ జూన్‌లోనే 'అకడమిక్' కేలండర్‌లోనే పేర్కొన్నామని చెప్తూ, అందుకు తగిన విధంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను సిద్ధం చేయలేదు. ఇది చాలా దారుణమైన విషయం.దీనిపై అనేక విమర్శలు రావడంతో తిరిగి మార్చి 14 నుంచి సమ్మేటివ్ పరీక్షల షెడ్యూల్‌ను ఇచ్చారు.



ఎస్.పి. మనోహర్ కుమార్
అధ్యక్షులు
యుటియఫ్ కృష్ణా జిల్లా

ఫార్మేటివ్ పరీక్షలు జవాబు పత్రాలు మూల్యాంకనం చేసి మార్కులు విద్యార్థుల జాబితాలో పోస్టింగ్ వేసేనాటికి సమ్మేటివ్ పరీక్షలు-3 మొదలవుతాయి. వెంటనే వాటి మూల్యాంకనం చేసి విద్యార్థులకు గ్రేడ్స్ ఇవ్వాల్సి ఉంది. గత సమ్మేటివ్ 1 మరియు 2 లలోచేసినట్లు 5% ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్ చేయిస్తామని, ఎనిమిదవ తరగతి విద్యార్థుల సమ్మేటివ్ పరీక్షల పత్రాలను పూర్తిగా అంటే 100% ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్ చేయిస్తామని ప్రకటించడంతో ఉపాధ్యాయులు పడే వత్తిడి అంతాఇంతాకాదు. ఇంత హడావిడి పరీక్షల విధానం అనవసరమని ఉపాధ్యాయులు, విద్యానిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

సిసిఈ నూతన విధానంలో విద్యార్థులను వేసవి సెలవులకు ముందే పై తరగతులకు ప్రమోట్ చేసి ఈ సంవత్సరం మార్చి 21 నుంచి పైతరగతుల సిలబస్ బోధన ప్రారంభించాల్సిఉంది. అదే సందర్భంలో మార్చి 17 వతేదీనుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవు తున్నాయి. వీటికి ఛీఫ్ సూపరింటెండెంట్లుగా, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా, ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు పలువురు నియమించ బడ్డారు. అలాగే అవసరమయిన చోట ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమిస్తారు. అంటే మార్చి 17 నుంచి ఉపాధ్యాయులు 10వ తరగతి పరీక్షల హడావుడిలో ఉంటే నూతన పాఠ్యాంశాల బోధన ఏ విధంగా సమర్థవంతంగా సాగుతుందో విద్యాశాఖ అధికారులు ఆలోచించాలి. ఈ నేపథ్యంలో మార్చి 28 నుంచి రెమిడియల్ టీచింగ్ అంటూ మార్పుచేయడం జరిగింది.

విద్యారంగంలో సంస్కరణల పేరుతో ప్రమాణాలు చేస్తూ విద్యాశాఖ అనేక ఇబ్బందులకు గురవుతుంది. పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోకుండానే అనేక విద్యాసంబంధ ప్రొసీడింగ్స్ ఎప్పటికప్పుడు విడుదల చేస్తుండటంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నారు. ప్రతి విద్యా సంవత్సరం డిసెంబర్‌లో జరిగే అర్థసంవత్సర పరీక్షలు ఈ సారి సమ్మేటివ్ పరీక్షలు-2 పేరుతో జనవరిలో జరిగాయి.అదీ మూడు పరీక్షలు సంక్రాంతి సెలవులు ముందు, మిగిలినవి సెలవుల తర్వాత జరిగాయి.

మరోవైపు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్‌లు విధానాలు మార్చి నెలలోనే అమలు చేయాలని అర్థంతరంగా ఉత్తర్వులు ఇచ్చారు. దీనితో ఉపాధ్యాయులకు ట్రైనింగ్‌లు, వాటి ఇన్‌ఫ్రాస్టక్చర్స్‌ను పాఠశాలల్లో అమర్చడం. అలాగే ఉపాధ్యాయలు ఐరిస్ మరియు వేలిముద్రలు సేకరించి ఆన్‌లైన్ చేయాల్సిన పరిస్థితి. ఒక్కో ఉపాధ్యాయునికి బయోమెట్రిక్ ఇన్‌స్టాల్ చేయడానికి కనీసం గం॥1.30ని॥ పైనే పడుతుంది. ఇంతటి వత్తిడిని ఈ సమయంలో ఉపాధ్యాయులపై పెట్టడం సరికాదు.

ఇదే సమయంలో ఎఫ్ఏ-4, ఎస్ఏ-2 మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మరోవైపు శాలసిద్ధి కార్యక్రమాల అమలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై తీవ్ర వత్తిడి కలిగిస్తున్నాయి.

విద్యాశాఖ అధికారులు సరైన సమయం ఉండగానే పరీక్షల షెడ్యూల్‌ను అలాగే విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్నద్ధం చేయాల్సి ఉంది. ఏది ఏమైనా విద్యాహక్కు చట్టంలో పొందుపరచిన విధంగా తరగతికి ఒక ఉపాధ్యాయుడు, సరి అయిన ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి మేరకు ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడం విద్యా వ్యవస్థలో గందరగళ పరిస్థితులకు దారి తీరుస్తున్నాయి. సిసిఇ విధానాన్ని ముందుగానే ప్రారంభించిన కేంద్ర విద్యా వ్యవస్థలు, తమ అనుభవాలతో సిసిఇ విధానాన్ని రద్దు చేయాలన్న దిశగా ఆలోచనలు చేస్తుండగా పాఠశాల విద్యాశాఖ అధికారులు ఈ రకమైన నిర్ణయాలతో విద్యా వ్యవస్థలో గందరగోళం సృష్టించడం ఎంతవరకు సమంజసము? ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విద్యావేత్తలతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సంస్కరణలు చేపట్టాలి. లేకుంటే ఉద్యమించక తప్పదు.

### శిశుసంరక్షణ సెలవు అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై సూచిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 60 రోజుల శిశుసంరక్షణ సెలవు సౌకర్యం కల్పించింది. ఈ ఉత్తర్వులు కొన్ని మున్సిపల్ కార్పోరేషన్ల నందు మరియు మున్సిపాలిటీలనందు అమలుకావడం లేదు. ఉత్తర్వు అమలుకై ఎటువంటి ఆదేశాలు అందియుండలేదని కొందరు కమీషనర్లు తెలిపి సెలవు నిరాకరించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్లనందు శిశు సంరక్షణ సెలవు ఉత్తర్వులు అమలు చేయవలసినదిగా మున్సిపల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్లకు, మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు ఇవ్వవలసినదిగా కమీషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి విజ్ఞప్తి చేయటమైనది.

### ఎస్‌ఏ-3 పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించాలి

1-5 తరగతుల విద్యార్థులకు ఎస్‌ఏ-3 పరీక్షలు మార్చి 15 నుంచి 18 వరకు మరియు 6-9 తరగతుల విద్యార్థులకు మార్చి 14 నుండి 27 వరకు నిర్వహించాలని సూచికలోని ఉత్తర్వుల ద్వారా ఎస్‌సిఇఆర్‌టి వారి ఆదేశాలు ఇచ్చారు. ఎలిమెంటరీ ఉపాధ్యాయులను మార్చి 1 నుండి ఇంటర్మీడియేట్ పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా నియమించబడి ఉన్నారు. ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ మరియు ప్రీఫైనల్ నిర్వహిస్తున్నారు. గత రెండు నెలలుగా గ్రాండ్ టెస్టులు, మహాసంకల్పం లాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులు 70 శాతంపైగా 10వ తరగతి ఇన్విజిలేషన్ డ్యూటీకి వెళ్ళవలసి ఉంది. వారంతా మార్చి 16న రిలీవ్ అయి మార్చి 31వ తేదీన పాఠశాలల్లో చేరుతారు. తిరిగి ఏప్రిల్ 4వ తేదీ నుండి స్పాట్ వ్యాల్యుయేషన్ డ్యూటీకి హాజరు కావలసి ఉంది.

ఈ నేపథ్యంలో మార్చి 14 నుండి 28 వరకు ప్రత్యేకంగా ఉన్నత పాఠశాలల్లో తగినంతమంది ఉపాధ్యాయులు లేక 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం కష్టతరం అవుతుంది. ఎస్‌ఏ-3 పరీక్ష పేపర్లన్నీ దిద్ది, రికార్డుల్లో నమోదు చేయుటకు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు తగిన సమయం ఉండదు. మార్చి 28 నుండి పాఠశాలల్లో సంసిద్ధత క్లాసులు నిర్వహించుటకు తగినంతమంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరు. దీనివలన ఆశించిన ఫలితాలు సాధించలేక పోవచ్చు. పై ఉత్తర్వుల్లో 8వ తరగతికి నూరు శాతం బాహ్యమూల్యాంకనం చేపట్టాలని సూచించినారు. ఈ మూల్యాంకనము చేపట్టుట కూడ సదరు ఉపాధ్యాయులే హాజరు కావల్సి ఉంది.

10వ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో క్లాసు రూమ్‌లు సమస్య ఏర్పడి మొత్తం 6 నుండి 9 తరగతుల విద్యార్థుల పరీక్షలు చెట్లకింద, వరండాల్లో నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎస్‌ఏ-3 పరీక్షలన్నీ ఏప్రిల్ నెలలో నిర్వహించాలని, పరీక్ష పేపర్లు దిద్దుటకు తగిన సమయం ఇవ్వాలని పాఠశాల విద్యా కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

### మార్చి 15 నుండి ఒకపూట బడులు నిర్వహించాలి

రాష్ట్రంలో వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం లాగానే మార్చి 15 నుండి ఒంటిపూట బడులు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడమైని.

## విద్యాహక్కును నిర్లక్ష్యం చేయొద్దు

### మరుగుదొడ్లకు నిరంతర నీటి సరఫరా ఉండాలి

### ఉపాధ్యాయుల ఖాళీలపై ప్రమాణ పత్రం దాఖలు చేయండి

### తెలుగు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

విద్యాహక్కును నిర్లక్ష్యం చేయడం రాష్ట్రాలకు తగదని సుప్రీంకోర్టు పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతులపై దాఖలైన పిటిషన్‌ను మార్చి 2న జస్టిస్ దీపక్‌మిశ్రా, జస్టిస్ ఆర్.భానుమతిల ధర్మాసనం విచారించింది. పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణకు గతంలోనే రూ.30కోట్లు కేటాయించామని, ప్రస్తుతం మరో రూ.50 కోట్లు కేటాయించామని ఏపీ తరపు న్యాయవాది గుంటూరు ప్రభాకర్ కోర్టుకి తెలిపారు. కోట్ల రూపాయలు కేటాయించడం కాదు పాఠశాలల్లోని మరుగుదొడ్లలో నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. విజయనగరంలో పర్యటించి నివేదిక ఇవ్వాలని అమికస్ క్యూరీ ఏకే గుప్తా కమిటీని ధర్మాసనం ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో 25వేలు, తెలంగాణలో 16వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేరెంట్స్ అసోసియేషన్ తరపు న్యాయవాది శ్రావణ్‌కుమార్ న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఖాళీలపై ఇరు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ప్రమాణ పత్రం దాఖలు చేయాలని సుప్రీం ఆదేశించింది. 317డీ అమలు వల్లే ఉపాధ్యాయుల భర్తీ చేయలేక పోతున్నామని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది వెంకట రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల నియామకంపై మూడు వారాల్లోగా సమాధానమివ్వాలని ఇరు రాష్ట్రాలను ఆదేశిస్తూ విచారణ మార్చి 23కి వాయిదా వేసింది.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు.

– సంపాదకవర్గం

## ఉద్యమవార్తలు పంపండి

**యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను, ఫోటోలను ఎప్పటి కప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**

– సంపాదకవర్గం

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **శనివారం, సోమవారం సిఎల్ పెట్టదలిస్తే రెండు రోజులకు విడివిడిగా సిఎల్ లెటర్ వ్రాయాలా?**
**- జి.సత్యనారాయణ, గంపలగూడెం, కృష్ణా జిల్లా**

**జవాబు :** అవసరం లేదు. ఒకే దరఖాస్తులో వ్రాసుకోవచ్చు. ఆదివారం అనుమతి కోరితే సరిపోతుంది.

ప్రశ్న : **మా సోదరుడు 31-8-2017న ఉద్యోగ విరమణ చేయబోతున్నారు. వారికి పదవీ విరమణ ద్వారా లభించే పెన్షనరీ సౌకర్యాలను ఆదాయపు పన్నుకు లెక్కించాలా? -రాఘవ, కంద్రిక, అనంతపురం**

**జవాబు:** పెన్షన్‌ను ఆదాయంగా చూపించాలి. గ్రాట్యుటీ, కమ్యూటేషన్, సంపాదిత సెలవు నగదుగా మార్చుకొనుట ఆదాయం పరిధిలోకి రావు.

ప్రశ్న : **నేను 31-1-2009న ఎస్ఏగా పదోన్నతి పొందాను. నా సేవా పుస్తకములో 1-2-2009 చేరినట్లు నమోదు చేశారు. దానిని ఎలా సవరించుకోవాలి.**
**- బిఎస్‌డి నాయక్, బంటుమిల్లి**

**జవాబు :** మీరు ఏ తేదీన విధులలో చేరితే ఆ తేదీని మాత్రమే సేవా పుస్తకంలో నమోదు చేస్తారు. మీరు 31-1-2009న విధులలో చేరియుంటే తప్పనిసరిగా 31-1-2009గానే నమోదు చేయాలి. సరిచేయమని ప్రధానోపాధ్యాయుడిని కోరండి.

ప్రశ్న : **నేను సిపిఎస్ ఉద్యోగిని నా ఎల్ఐసి, గృహనిర్మాణం అప్పు అసలు, పిఎఫ్ తదితరాలు కలిసి 2,10,000/-లు సేవింగ్స్ వస్తున్నాయి. అయితే సిపిఎస్ మొత్తం 50వేలు అదనంగా చూపించుకోవడానికి ఎస్‌టిఓ అభ్యంతరం తెలుపుతున్నారు. సమంజస మేనా?**
**- జ్యోష్‌రెడ్డి, చిత్తూరు**

**జవాబు :** సమంజసం కాదు. ఆదాయపు పన్నుశాఖ సర్క్యులర్ సిబిటి తేది.12.02.2016న ఇచ్చిన వివరణలో 80సి సేవింగ్స్ లక్షాయాభై వేలు దాటితే సిపిఎస్‌లోని అదనపు సొమ్ము 50వేల వరకు 80సిసి(1బి)లో చూపుకోవచ్చునని తెలిపినారు. అయితే డిటిఏ ఇచ్చిన సర్క్యులర్‌లో దానికి విరుద్ధంగా ఇచ్చినప్పటికి భిన్నమైన అభిప్రాయాలు ఉన్నందున ఆదాయపు పన్ను శాఖ వారిని సంప్రదించమని పేర్కొనినందున పై వివరణ ప్రకారం ఎస్‌టిఓకి ప్రాతినిధ్యం చేయండి. స్థానిక యుటియఫ్ నాయకుల సహకారం తీసుకోండి.

ప్రశ్న : **నేను 31.01.2017న ఉద్యోగ విరమణ చేశాను. గ్రూపు ఇన్సూరెన్సు సొమ్ముకొరకు పట్టికలు విడుదల చేసినట్లు చెబుతున్నారు. వాస్తవమేనా?**
**- పి.సూర్యనారాయణ, పాలకొల్లు**

**జవాబు :** ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఓ ఎంఎస్ నం.13; తేది.24.01.2017 ప్రకారం 2016 సం॥లో ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే జిఐఎస్ లెక్కింపు పట్టికలు విడుదల చేశారు. మీరు 2017లో ఉద్యోగ విరమణ చేసినందున మీకు వర్తించవు. వేచి వుండండి.

ప్రశ్న : **మొదటి బిడ్డ జన్మించినప్పుడు పితృత్వ సెలవు వాడుకొన లేదు. రెండవ బిడ్డ పుట్టినప్పుడు వాడుకోవటం జరిగింది. ప్రస్తుతం మూడవ బిడ్డ జన్మనించినందున పితృత్వ సెలవు వాడుకొన వచ్చునా?**
**- బి.నాగేశ్వరరావు, నెమలిపురం**

**జవాబు :** అవకాశం లేదు. ఇద్దరు జీవించి ఉన్న బిడ్డల వరకు మాత్రమే అవకాశం వుంటుంది. జిఓ ఎంఎస్ నం.231; తేది.16.09.2005నందు "It shall be granted to those with less than two surviving children" అని పేర్కొనడం జరిగింది.

ప్రశ్న : **నేను 24 సం॥ల స్కేలు పొందిన అనంతరము పదోన్నతి పొందాను. నా వేతనం ఎఫ్ఆర్-22బి ప్రకారం నిర్ణయించ బడే అవకాశం ఉందా?**
**- వి.రత్నగిరి, అనంతపురం**

**జవాబు :** లేదు. మీరు 24 సం॥ల స్కేలు పొంది పదోన్నతి పొంది నందున ఎఫ్ఆర్-22ఎ(i) ప్రకారం వేతన నిర్ణయం జరుగుతుంది.

ప్రశ్న : **తల్లి పేరును కూడా అడ్మిషన్ రిజిష్టర్‌లో చేర్చాలనే ఉత్తర్వుల సంఖ్యను తెలుపగలరు?**
**- ఎ.కె.పి.సోమశేఖర్, కర్నూలు**

**జవాబు :** విద్యాశాఖ ఉత్తర్వులు మెమో నం.7679/ పిఇ.సర్వీస్- II/ఎ2/2010-1; తేది.14.09.2010 ద్వారా తల్లిపేరును కూడా అడ్మిషన్ రిజిష్టర్‌లో చేర్చవలనని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# బయోమెట్రిక్‌కు బలైన ఉపాధ్యాయిని




**ఏలూరు సిటీ :** బయోమెట్రిక్ హాజరు విధానం ఉపాధ్యాయుల్లో భయోత్పాహం సృష్టిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లాలో బయోమెట్రిక్ హాజరు నమోదు కోసం వెళ్లిన బి.రత్నకుమారి అనే ఉపాధ్యాయిని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఉపాధ్యాయ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. పెరవలి మండల పరిషత్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న రత్నకుమారి ఫిబ్రవరి 16 ఉదయం పాఠశాలలో విధులకు హాజరయ్యారు. అక్కడి బయోమెట్రిక్ హాజరు యంత్రం పని చేయక పోవటంతో నరసాపురం రోడ్డులోని పాఠశాల నుంచి పంచాయితీ కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ పంచాయతీ సెక్రటరీ లేకపోవటంతో జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లగా... ఇంటర్నెట్ సక్రమంగా పనిచేయ లేదు. దీంతో హాజరు నమోదు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. అక్కడా యంత్రం సక్రమంగా పనిచేయని కారణంగా తిరిగి జెడ్పీ ఉన్నత పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న రత్నకుమారిని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను తొలుత పెరవలి పిహెచ్‌సీకి... అక్కడి నుంచి తణుకులోని ఆసుపత్రికి... మెరుగైన వైద్యం కోసం భీమవరంలోని ఆసుపత్రికి తరలించారు. రత్నకుమారి అక్కడ చికిత్స పొందుతూ ఫిబ్రవరి 17వ తేదీన మరణించారు. 55 యేళ్ల వయసులో మహిళా ఉపాధ్యాయిని బయో మెట్రిక్ హాజరు నమోదు కోసం వీధుల వెంట తిరుగుతూ.... ప్రమాదానికి గురై మరణించటం ఉపా ధ్యాయులను కలచివేసింది. అధికారులు మౌలిక సౌకర్యాలు కల్పించకుండా... ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకుని ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజర య్యేలా చూడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టింది. అయితే అరకొర సౌకర్యాలతో ఈ విధానాన్ని అమలు చేస్తుండ టంతో ఉపాధ్యాయులంతా బయోమెట్రిక్ హాజరు వేసే విషయంలో మానసికంగా నలిగిపోతున్నారు. పాఠశాలలో బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేయకపోవటం, యంత్రం ఉన్నా ఇంటర్నెట్ కనెక్ట్ కాక పోవడం, ఇతర గ్రామాలు, పక్క మండలాలకు సైతం వెళ్లి హాజరు నమోదు చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈ విధానంపై జిల్లాలోని ఉపాధ్యాయులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధానం కొనసాగితే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లాలో 3,260 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.... సుమారు 15వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరి కోసం 428 ఉన్నత పాఠశాలలు, 575 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, 50 మండల రిసోర్స్ కేంద్రాల్లో బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్నెట్ సక్రమంగా పనిచేయకపోవటంతో హాజరు నమోదు విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము పనిచేస్తున్న పాఠశాలల్లోని బయోమెట్రిక్ యంత్రం పనిచేయక పోతే సమీపంలోని గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా పక్క గ్రామం, పక్క మండలానికి అయినా వెళ్లి హాజరు నమోదు చేయాలనే అధికారుల ఆదేశాలతో ఉపాధ్యాయులు మానసికంగా ఆవేదనకు గురవుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ జెఏసి పిలుపు మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని వందశాతం ఉపాధ్యాయులు ఫిబ్రవరి 20న నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై బయోమెట్రిక్, ఫోటోస్ అప్‌లోడ్, కలెక్టర్ అహంకార వైఖరి మొ॥ సమస్యలపై నిరసన తెలిపారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన ర్యాలీల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టర్ వైఖరిని ఎండగట్టారు. నిరసన ర్యాలీల్లో జిల్లా వ్యాప్తంగా 5000మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరణించిన రత్నకుమారికి జిల్లా అంతటా ఉపాధ్యాయు లు నివాళులర్పించారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పశ్చిమ గోదావరి జిల్లా టీచర్స్ జెఏసి తరపున ఉద్యమాభివందనాలు తెలియ జేసింది.

ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, ఏపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బిఏ సాల్మన్‌రాజు, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు డివిఏవీ ప్రసాదరాజు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, ఎంబిటిఎస్ నాయకులు బి.మనోజ్ కుమార్, ఆప్టా నాయకులు ధర్మరాజు, వైఎస్సార్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.సుధీర్, టిఎన్‌యుఎస్ నాయకులు టివి రామకృష్ణ, ఆర్‌యుపిపి నాయకులు రాజబాబు, ఆపస్ నాయకుడు రాజకుమార్, డిటిఎఫ్ నాయకుడు నరహరి, పిఈటి అసోసియేషన్ నాయకులు ఎంఎల్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

**ఉపాధ్యాయ జెఏసితో జాయింట్ కలెక్టర్ చర్చలు సఫలం**



ఉపాధ్యాయ జెఏసితో జాయింట్ కలెక్టరు చర్చలు జరిపారు. బయోమెట్రిక్ హాజరు పరికారాలు ఉన్న పాఠశాలల్లో ఆ టీచర్లు మాత్రం వేయాలి. మిగిలిన టీచర్లు వేయనవసరం లేదు. బయోమెట్రిక్ పరికరాలు ఉన్న పాఠశాలల్లో కూడ విద్యుత్ లేకపోయినా, పరికరం పనిచేయకపోయినా, ఇంటర్నెట్ పనిచేయకపోయినా రిమార్కు వ్రాసి హాజరు పట్టికలో సంతకం చేస్తే సరిపోతుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సంరంభం

**శ్రీకాకుళం జిల్లా**

### విలువలు గల రాజకీయాల కోసం అజశర్మను గెలిపించండి



**సోంపేట :** విలువలు గలిగిన రాజకీయాల కోసం, నిస్వార్థంగా గత 30 సం॥లుగా ప్రజా సమస్యలు పరిష్కారానికై పోరాడుతున్న ఎ.అజశర్మను ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపొందేందుకు గాను కృషి చేయవలసిందిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 24న సోంపేట మండలం మామిడిపల్లి, బారువలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశాలు యుటియఫ్ జిల్లా కార్యదర్శి లండ బాబూరావు అధ్యక్షతన జరిగాయి.

సమావేశంలో 216 ప్రజా సంఘాలు మరియు ప్రస్తుత ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ బలపరుస్తున్న అభ్యర్థి ఎ.అజశర్మ ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధికై ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని, విద్య వైద్య, రవాణా రంగాలను అభివృద్ధి పరచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ఉద్యమానికి తాను నాయకత్వం వహిస్తానని అజశర్మ హామీనిచ్చారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు సమేన జానకీ, రామయ్య, హేమ సుందర్, జి.ప్రకాష్, కృష్ణారావు, గోపి, దొరబాబు, రవి, సంతోష్, రమేష్, ధర్మారావు, దున్న సత్యం, లక్ష్మీనారాయణ, జి.శ్రీనివాసరావు, రాజు, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అజశర్మ, ప్రజాసంఘాల నాయకులు సోంపేట జెడ్పిటిసి సూరాడ చంద్రమోహన్‌ను కలిసి విజయానికి సహకరించాల్సిందిగా కోరారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో అజశర్మను గెలిపించండి



**పాతపట్నం :** ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఉద్యమ నాయకుడు అవధానుల అజశర్మకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాల్సిందిగా ఫిబ్రవరి 25న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ ఆధ్వర్యంలో యుటియఫ్ ప్రతినిధివర్గం పాతపట్నంలో పలువురు ప్రముఖులను, ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు.

పాతపట్నంలోని పలువురు ప్రముఖులను యుటియఫ్ జిల్లా కార్యదర్శి చినబాబు, యుటియఫ్ జిల్లా ఆడిట్ నాయకులు లక్కోజీ శ్రీనివాసరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మద్దిల శంకరరావు, ఎన్.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రొగేటి ఆనంద రావు, హరిదాస్, ఆనెం మురళీ, ఎం.షణ్ముఖరావు, సిఐటియు సీనియర్ నాయకులు కె.సూరయ్యలు కలిసి అజశర్మకు ఓటువేసి గెలిపించాల్సిందిగా కోరారు.

యుటియఫ్ సిఐటియు ప్రతినిధులు పాతపట్నం మాజీ సర్పంచ్ మజ్జి భుజంగరావు వైఎస్సార్ పార్టీ మండల నాయకులు కొండాల అర్జునుడు, పిఆర్‌టియు నాయకులు రేగేటి మధు, ఎంఇఓ సింహాచలం తదితరుల మద్దతు కోరారు. కార్యక్రమంలో సింహాచలం, అంకడాల తేజ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సిఐటియు పాతపట్నం కార్యాలయంలో జరిగిన ఐక్యవేదిక సమావేశంలో గౌంటి గిరిధర్ ప్రసంగిస్తూ 21 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపరుస్తున్న ఎ.అజశర్మ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

### ప్రజా సమస్యల సాధనయే లక్ష్యంగా కృషి చేస్తున్న నిత్య శ్రామికుడు అవధానుల అజశర్మను గెలిపించండి



**మందస :** పిడిఎఫ్ ప్రచార కమిటీ కన్వీనర్ గుంట కోదండరావు ఆధ్వర్యంలో మార్చి 4న మందస మండలంలోని కొత్తపల్లి, సొండిపూడి, పొత్తంగి సిరిపురం, బైరిసారంగిపురం, జిఆర్ పురం ఉన్నత పాఠశాల లతోబాటు ఏపిఎన్‌డబ్ల్యుఆర్ స్కూల్, కెజిబివి పాఠశాలలను యుటియఫ్, ప్రజా సంఘాల బృందం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అజశర్మ గెలుపుకై పర్యటించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ అజశర్మ గత 30 సం॥లుగా ప్రజా సమస్యల సాధనయే లక్ష్యంగా కృషిచేస్తున్న నిత్య శ్రామికుడని తెలిపారు. అజశర్మ గెలుపు ప్రజా విజయం అవుతుందని తెలిపారు.

ఈ పర్యటన బృందంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్. పరమేశ్వరరావు, అధ్యక్షులు కంచరాన మాధవరావు, సిఐటియు నాయకులు దిలీప్‌కుమార్, రైతు సంఘ నాయకులు మోహనరావు, కె.రవీంద్రరావు, టి.జయరాం, ఎస్.సోమనాథ్, డి.వైకుంఠరావు, కె. టొంకాధరరావు, దుర్గాప్రసాద్, పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అజశర్మకు విస్తృతంగా ఎన్నికల క్యాంపైన్




ఉత్తరాంధ్ర నియోజకవర్గానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న అజశర్మకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని విజయ నగరం జిల్లాలో మండల నాయకత్వం నుండి రాష్ట్ర నాయకుల వరకు 34 మండలాల్లో, 4 మున్సిపాలిటీలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిం చారు. అభ్యర్థి 3 దఫాలుగా జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.

జిల్లాలో పాత తాలూకా కేంద్రాలుగా గల 8 ప్రాంతాలలో ఓటర్లతో సదస్సులు జరిపారు. విజయనగరం కేంద్రంలో ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కారామయ్య, మాజీ ఎమ్మెల్సీ, ప్రొ॥ కె.నాగేశ్వర్ ప్రధానవక్తగా, ప్రస్తుత ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ కురుపాంలో ప్రధాన వక్తలుగా పాల్గొని ఉపన్యసించారు. సదస్సులు జరిగిన తరువాత ప్రచారం ఊపందుకుంది.

ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించడం, ఓటరు స్లిప్పులు అందివ్వడం బృందాలు వారిగా నిర్వహించారు. కొన్ని ప్రాంతాలలో మహిళా టీచర్లు బృందంగా ప్రచార క్యాంపెయిన్ చేశారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుని సహకారాన్ని కోరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, సర్వీస్ రూల్స్ సాధన, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ వంటి అంశాలను ప్రచారం చేశారు.

విద్యారంగ పరిణామాలు, మండలి ఎన్నికలు-మేధావుల పాత్ర, చట్టసభలు-విలువలు-మేధావులు, గిరిజన విద్య-అభివృద్ధి వంటి అంశాలపై సెమినార్‌లు జరిగాయి. 5 రకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. జిల్లాలో ఎన్నికల బాధ్యతను యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి నిర్వహిస్తున్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కృష్ణారావు, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, కె.శేషగిరి, ఎ.శివవర్మ, ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, రాములప్పుడు, టి.రమేష్, జి.వెంకట నాయుడు, జి.వెంకటరావు, జి.పార్వతి, ఎ.సత్యశ్రీనివాస్, ఎం.అప్పల నాయుడు, జె.ఈశ్వరరావు, రమేష్‌చంద్ర పట్నాయక్, ఎన్.శ్రీరాములు, వై.స్వామినాయుడు, పి.మధుసూధనరావు, పి.లక్ష్మణ, వి.ప్రసన్న కుమార్‌లు పాల్గొని ప్రాంతాలవారీగా ఎన్నికల బాధ్యతలను చూస్తున్నారు.

### జిల్లా వ్యాప్తంగా అజశర్మకు మద్దతుగా బైక్ ర్యాలీలు



విజయనగరం జిల్లాలో ప్రధాన కేంద్రాలుగా గల సాలూరు, విజయ నగరం, పార్వతీపురం, చీపురుపల్లిలలో అజశర్మకి మద్ధతుగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బైక్‌లతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అజశర్మ గెలుపే లక్ష్యంగా ఈ ర్యాలీలు జరిపారు. అన్ని మద్ధతు సంఘాల మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, సిపిఎస్ విధానం రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ధ్యేయంగా, గిరిజన యూనివర్శిటీ స్థాపన, ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన వంటి ప్రధాన అంశాలు అజెండాగా శ్రేణులు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ పాఠశాలలు, కాలేజీలు, పబ్లిక్ సెక్టారు సంస్థలలో విస్తృతంగా పర్యటించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రధాన బాధ్యులతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకత్వం నుండి మండల స్థాయి నాయకత్వం వరకు పర్యటనలు, ర్యాలీలు, సదస్సులు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్ల దగ్గర నుండి హామీలను కోరారు.

**కడప జిల్లా**

### ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందాం

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా కడప సిటీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, ఎస్‌వి డిగ్రీ కాలేజీ, శ్రీహరి డిగ్రీ కాలేజీ, ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలు గాంధీ నగర్, మెయిన్ ఉర్దూ బాలికలు బాలుర, ప్రాథమిక పాఠశాలల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మస్తాన్ సాహెబ్ ప్రిన్సిపాల్ చేతులమీదుగా కత్తి నరసింహారెడ్డి, గేయానంద్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీమకు త్రాగునీరు, సాగునీరు, ఖనిజాధార పరిశ్రమలు, హైకోర్టు, రైల్వేజోన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కార్పోరేట్ విద్య వైద్య సంస్థల నియంత్రణ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మిడ్ డే మీల్స్ అమలు, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సిపిఎస్ రద్దు పాత పెన్షన్‌అమలు, హెల్త్‌కార్డుల అమలు, పిఆర్‌సి బకాయిల చెల్లింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమ అభ్యర్థులైన కత్తి నరసింహారెడ్డి, గేయానంద్‌లకు ఓట్లువేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. గంగన్న, ఎస్.మస్తాన్, భాషా, ఎస్.దావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### గేయానంద్, కెఎన్‌లను గెలిపించండి




**తొండూరు :** శాసనమండలి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థి డాక్టర్ ఎం.గేయానంద్, టీచర్స్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను ప్రథమ

ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజా విజ్ఞప్తి చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయమందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో తమ గళాన్ని వినిపించి, ఉపాధ్యాయ, ఉద్యోగులు ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన కోరారు. డాక్టర్ ఎం.గేయానంద్ నిరాడం బరంగా ఉంటూ తన ఎమ్మెల్సీ పదవీ కాలంలో ప్రజల పక్షాన,ప్రజా సమస్యలకై పోరాడారని వారు గుర్తు చేశారు. కడపకు ఉక్కు పరిశ్రమ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని నిరాహార దీక్షలు చేసి శాసనమండలిలో పోరాడారని చెప్పారు. నిరంతరం పోరాడుతున్న అభ్యర్థులను వెన్నంటే నిలబడి గెలిపించాలని అన్నారు.

కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణారెడ్డి, సిఐటియు నాయకులు ఎస్ఏ గఫూర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న నరసింహులు, కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

### ఎస్‌టియు, యుటియఫ్ అభ్యర్థులను గెలిపించండి



**నందలూరు :** త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటియఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ఎస్‌టియు, యుటియఫ్ నందలూరు శాఖ నాయకులు రౌఫ్‌బాషా, అల్లం అశోక్‌కుమార్‌లు కోరారు. వారు మండలంలోని 10 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా॥ ఎం.గేయానంద్‌లను గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మోహన్‌రాజు, రమేష్, జయచంద్ర రాజు, సంజీవప్రసాద్, నరసింహామూర్తి, షఫీ, నరసింహారావు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డా॥ గేయానంద్, నర్సింహారెడ్డిలను గెలిపించుకుందాం

పిడిఎఫ్ అభ్యర్థులు డా॥ ఎం.గేయానంద్, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ స్థానిక కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయటానికి కార్పొరేట్ విద్య అరికట్టడానికి ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. త్రాగునీరు, పరిశ్రమలు ఏర్పాటు, ఖనిజాధార పరిశ్రమలు నిరుద్యోగ, భృతి, ఉక్కు ఫ్యాక్టరి స్థాపన తదితర డిమాండ్ల పరిష్కారంకోసం పరిస్థితిని గెలిపించుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె.నరసింహారావు ఎస్.మస్తాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమ ప్రయోజనాల కోసం గేయానంద్‌ను గెలిపించుకుందాం



రాయలసీమ మరియు కడప అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే డా॥ ఎం.గేయానంద్ మార్చి 9న జరుగబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిమీద ఉందని శ్రీహాస్పిటల్‌లో రాయలసీమ అభివృద్ధి వేదిక (ఆర్‌డిఎఫ్) ముద్రించిన కరపత్రాలను విడుదల చేసిన జిల్లా కన్వీనర్ సి.ఓబుల్‌రెడ్డి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి ఎ.రఘునాథ్‌రెడ్డి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగితే రాయలసీమకు తీరని నష్టం జరుగుతుందని గగ్గోలు పెట్టిన రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు విభజన జరిగిన తరువాత వారు నోరు మెదిపిన పాపాన పోలేదన్నారు. రాయలసీమ మరియు కడప జిల్లా అభివృద్ధి కోసం కావలసిన త్రాగునీరు, ఖనిజాధార పరిశ్రమలు, ఉక్కు పరిశ్రమ, పట్టభద్రులకు నిరుద్యోగ భృతి తదితర అంశాలపై శాసనమండలి సభ్యునిగా గేయానంద్ మండలిలో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. రాయలసీమ అభివృద్ధి వేదికలను ఏర్పాటుచేసి కన్వీనర్‌గా ఉన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటూ వీరి సమస్యల పరిష్కారం కోసం, ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) శాసనమండలిలో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. మన ఉద్యమాలను ప్రజా సమస్యలను, రాయలసీమ అభివృద్ధి, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాల తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించగలిగిన వ్యక్తి. గేయానంద్‌ను శాసనమండలి సభ్యునిగా మార్చి 9న జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటువేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రసాద్‌రాజ్ (ఆర్‌డిఎఫ్ కో-కన్వీనర్), ఎన్.శివరాం, యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.నరసింహారావు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పర్యటన

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఫిబ్రవరి 14 నుండి 18వ తేదీల వరకు నాలుగు రోజులపాటు ఆత్మకూరు, బెజగుప్ప, శింగనమల, కళ్యాణదుర్గం మండలాలలో పర్యటించారు. ఎమ్మెల్సీతోపాటు రాష్ట్ర కార్యదర్శి జిలాన్, అధ్యక్షులు సుధాకర్, ప్రధానకార్యదర్శి రమణయ్య,

గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు కోటేశ్వర్రు, ఈశ్వరయ్యలు పర్యటించారు.

ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో వుండాలి. విలువలు కలిగి వుండాలి. విద్య వైద్యరంగాలను, ప్రభుత్వ విద్యను పరిరక్షించాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎవరు అధికారంలోకి వస్తే ఉద్యమాల వైపు వుంటూ, సమస్యలను పరిష్కరించేంతవరకు శాసన మండలిలో గళము విన్పిస్తారన్నారు. మోడల్ స్కూళ్ల సమస్యల మీద, కెజిబివిల సమస్యల మీద ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడమైనదన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతము చేయడానికి మీరు బయట ఉద్యమాలు చేస్తే పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా మేము శాసన మండలిలో మీ వాణిని విన్పిస్తామన్నారు. కావున ఉద్యమ నాయకులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న గేయానంద్, టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరింపబడాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయా మండలాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కెజిబివి పాఠశాలలు, పాలిటెక్నిక్ మొ॥ వాటిని ఎమ్మెల్సీ పర్యటించారు. వీరివెంట నాయకులు చంద్రమోహన్, సలీమ్, మారుతీ, మంజునాథ్, అబ్దుల్లా మొ॥ వారు పర్యటించారు.

### యేలేటి నర్సింహమూర్తి పదవీ విరమణ సన్మానం

**భీమవరం :** స్థానిక యుటియఫ్ కార్యాలయమందు ఫిబ్రవరి 28న ఎస్‌జిటిగా పనిచేస్తున్న యేలేటి నర్సింహమూర్తి పదవీ విరమణ సభ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో జిల్లా కార్యదర్శి సిహెచ్. పట్టాభిరామయ్య మాట్లాడుతూ దాదాపు 19 సం॥ల పాటు ఉపాధ్యాయునిగా, యుటియఫ్ కార్యకర్తగా పనిచేసిన నర్సింహమూర్తి యుటియఫ్‌కు, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలంటే ఉపాధ్యాయుల అందరూ యుటియఫ్ ఇచ్చే పిలుపును అందుకుని ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పింఛను పద్ధతిని పునరుద్ధరిం చాలని కోరారు. ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భీమవరం మండల మాజీ విద్యాశాఖాధికారి పిఎన్‌వి రామకృష్ణంరాజు, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామ రాజు, యుటియఫ్ గౌరవాధ్యక్షులు ఆర్.కమలరాజు మరియు జివి మురళీధర్, జి.అబ్రహం, పి.రమేష్‌బాబు, ఆర్.రాజేశ్వరరావు, సత్యనారాయణ, నర్సింహయ్య, ధర్మారావు, సారధి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.జె.డి.కి శుభాకాంక్షలు తెలియజేసిన యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ



రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, జోన్-2గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన దేవానందరెడ్డిగారిని జిల్లా శాఖ పక్షాన అభినందించడం జరిగింది. ఈ బృందంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి యస్.యస్.వి.చలపతి, వి.చంద్రశేఖరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిలర్ కె.వి.వి.నాగేశ్వరరావులు ఉన్నారు.

### కడప ఆర్‌జెడికి అభినందనలు



కడప జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన బి.ప్రతాప రెడ్డి 2014 నవంబర్ నుండి నిన్నటి వరకు జిల్లా విద్యాభివృద్ధికి పాటు పడ్డారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో నూరుశాతం సాధించుటకు ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేసి జిల్లాను మొదటి స్థానానికి తీసుకువచ్చారు. మరల ఇక్కడే కడప జిల్లాకు పదోన్నతి కలిగి ఆర్‌జెడిగా నియామకము పొందినందులకు యుటియఫ్ జిల్లాశాఖ తరపున ప్రతాపరెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్.వి.సుబ్బరాజు, కోశాధికారి బి.హరిప్రసాద్, ఆడిట్ కన్వీనర్ వై.మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.రామాంజనేయులు, సివి రమణ, జి.వెంకటసుబ్బయ్య, వల్లూరు, కడప మండలాల అధ్యక్షులు ఎస్.మస్తాన్‌బాష, శ్రీహరి పాల్గొన్నారు.

### కడలి గంగిశెట్టి వర్ధంతి సభ




ఐనవిల్లి మండల శాఖ ఆధ్వర్యములో ఫిబ్రవరి 20న ఉద్యమ పతాక గేయరచయిత కడలి గంగిశెట్టి వర్ధంతి సభ నిర్వహించారు. సీనియర్ నాయకులు రెడ్డి వీరాస్వామి, పి.మురుగేశ్వరరావు, ఐనవిల్లి మండల శాఖ బాధ్యులు కె.కాశీపతి, జి.బంగార్రాజు, బి.శ్రీనివాసరావు, మరియు కార్యకర్తలు హాజరైనారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### నూతన పెన్షన్ నష్టదాయకం - ఎంవిఎస్ శర్మ




నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా మారిందని, తక్షణం దీనిని ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానంలోనికి తీసుకురావాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఓ హోంలో "నూతన పెన్షన్ విధానం – పర్యావసానాల"పై సెమినార్‌లో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ నూతన పెన్షన్ విధానంలో ఉద్యోగుల మూలవేతనం కరువుభత్యం నుండి ప్రతీనెల 10% మినహాయిస్తున్నారని, నేటికి 13 యేళ్ళు గడుస్తున్నా ఆ ఉద్యోగి ఖాతాలో ఎంత మొత్తం జమ అయినదో తెలియజేయడం లేదని, దీనితో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెన్షన్ ఫండ్ మొత్తాలని షేర్ మార్కెట్‌కు తరలించడం ద్వారా ఆ సొమ్ముకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా పెన్షన్ బాధ్యతల నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయని అన్నారు. ఈ విధానాల వలన పాత పెన్షన్ కూడా గ్యారెంటీ లేకుండా పోతుందని, కాబట్టి ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా కలసికట్టుగా పోరాడి ప్రభుత్వం తన విధానాలని మార్చుకునేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్న ఈ సదస్సుకు "గరిమెళ్ళ అధ్యయన వేదిక" కన్వీనర్ ఎస్.కిషోర్‌కుమార్ అధ్యక్షతన వహించగా ఉద్యోగ సంఘాలు, నాయకులు కె.శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు గొంటి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అజశర్మ విజయానికి కృషి చేయండి

ఉత్తరాంధ్ర అభివృద్ధికోసం, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల, గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్య మాలు నిర్వహిస్తున్న 216 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపరుస్తున్న మరియు ప్రస్తుత ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ బలపరుస్తున్న ఎ.అజశర్మను ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలు పొందడానికి కృషి చేయవలసిందిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి 11న శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ ఫిబ్రవరి 14న విశాఖపట్నంలో జరుగనున్న ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. స్టడీ సర్కిల్స్ నిర్వహించాలని, ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక చందాదారులుగా చేర్పించాలని కోరారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్ జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, కోశాధికారి పొందూరు అప్పారావు, జిల్లా కార్యదర్శులు కోరాడ వైకుంఠరావు, లండ బాబూరావు, బి.విజయకుమారి, వై.ఉమాశంకర్, ఆర్.సుశీల, ఆరిక భాస్కరరావు, టి.వైకుంఠరావు, ఎస్. మహేష్, కె.చంద్రరావు అన్ని మండల, పట్టణ శాఖల నాయకులు పాల్గొన్నారు.

### విద్య సామాజిక ఆర్థిక మార్పులకు కారణమై దేశాభివృద్ధిని నిర్దేశిస్తుంది - ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య



విద్య ద్వారా సామాజిక ఆర్థిక మార్పులు తిరిగి దేశాభివృద్ధిని నిర్దేశిస్తుందని విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని దాని ద్వారా విజ్ఞానదాయక, ఆరోగ్యదాయక, ఆర్థిక అంతరాలు లేని నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రముఖ విద్యా వేత్త, ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాజీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చుక్కారామయ్య పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో గరిమెళ్ళ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో "విద్యారంగ పరిణామాలు" అనే అంశంపై సెమినార్ జరిగింది. సెమినార్‌కు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు విజికె మూర్తి అధ్యక్షత వహించారు.

సెమినార్‌లో చుక్కారామయ్య ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డీమానటైజేషన్, నగదు రహిత బదిలీలు ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తాయని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం గత 30 సం॥లుగా నిర్లక్ష్యానికి గురవడంతోబాటు ప్రైవేటీకరణకు దారితీస్తున్నదని తెలిపారు. సింగపూర్, పోలెండ్ లాంటి చిన్న దేశాలు, చైనా లాంటి పెద్ద దేశాలు ఆర్థిక పురోగమనానికి విద్యాభివృద్ధి మూలకారణమని

తెలిపారు. అమర్త్యసేన్‌లాంటి ఆర్థిక శాస్త్రవేత్తలు మేధావులు చేసిన సూచనలను ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం సరికాదని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అందుకుగాను ప్రజలు పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

విలువల రాజకీయాలకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నికరంగా పోరాడే పిడిఎఫ్ తరపున 216 ప్రజాసంఘాలు బలపరుస్తున్న ఉత్తరాంధ్ర పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎ.అజశర్మ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజాయితీగా ఆదర్శంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన చరిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రండ్ (పిడిఎఫ్) ఎమ్మెల్సీలదని పిడిఎఫ్ విజయానికి కృషి చేయడం ద్వారా మధ్యతరగతి పేద ప్రజానీకం ఉద్యమాలకు ఊతమివ్వాలని పిలుపునిచ్చారు.

సెమినార్‌లో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎ.అజశర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన కృషిని కొనసాగిస్తానని తెలిపారు.

సెమినార్‌లో ప్రొఫెసర్ విష్ణుమూర్తి, డాక్టర్ అప్పారావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, గరిమెళ్ళ అధ్యయన వేదిక కన్వీనర్ ఎస్.కిశోర్‌కుమార్, గజల్ కళాప్రతినిధి ప్రధాన ఆదినారాయణ, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహనరావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అప్పలరాజు, బ్యాంక్ ఉద్యోగ సంఘ నాయకులు సుధాకర్, మెడికల్ & హెల్త్ సంఘ నాయకులు పి.అప్పారావు తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రజాసంఘాలు ఎల్ఐసి, పోస్టల్, బ్యాంక్, సిఐటియు, పెన్షనర్లు, యుటియఫ్, డిటిఎఫ్, హెచ్ఎం అసోసియేషన్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం, కెవిపిఎస్, జెవివి, డాక్టర్స్ తదితర సంఘాల నుండి నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గరిమెళ్ల అధ్యయన వేదిక స్టడీ సర్కిల్



**రాజాం :** శ్రీకాకుళం జిల్లా రాజాం కేంద్రంలో గరిమెళ్ళ అధ్యయన వేదిక స్టడీసర్కిల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజాంనందు జరిగినది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా ప్రొ॥ కె.నాగేశ్వర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ సమాజ మార్పునకు సాధనగా ఉండాలన్నారు. ఎన్నికల్లో ప్రజా సమస్యలను ముందుకు తెచ్చేవారిని నాయకులుగా ఎన్నుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేటాయించిన రూ.50కోట్లు ఏ మూలకూ సరిపోవన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు ప్రభుత్వం ఏం కృషి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లోని విశాఖ రైల్వేజోన్ ఊసే లేదన్నారు. 2004లో తీసుకొచ్చిన కంట్రి బ్యూటరీ పెన్షన్ విధానం – న్యూ పెన్షన్ – నో పెన్షన్ అన్న విధంగా ఉందన్నారు. దీనిపై అప్పుడే శాసనమండలిలో అభ్యంతరం లేవనెత్తామని గుర్తుచేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని చెప్పారు.

రోటరీ క్లబ్ గవర్నర్ ఎం.అప్పలనాయుడు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎన్నిక, ఎంపిక అప్రజాస్వామికంగా జరుగుతున్నాయని, దీంతో అసమర్థులే నాయకులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించే వారికే ఓటువేసే సంస్కృతిని ఏర్పాటు చేయాలన్నారు. సదస్సులో ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.మధన మోహన్, ఎల్ఐసి డివిజన్ కార్యదర్శి పి.ప్రభాకరరావు, రెడ్‌క్రాస్ నుంచి కొత్తా సాయి ప్రశాంత్‌కుమార్, ఎస్‌సిఎస్‌టి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొత్స జానకిరామ్, రిటైర్డ్ సంఘం అధ్యక్షులు ఆర్.అప్పల నాయుడు, సిఐటియు నాయకులు సిహెచ్ రామ్మూర్తి, నాయకులు వెలుగు రామినాయుడు, ఆర్.గణపతిరావు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. పి.వాసు, వి.శివరాం నాయుడు, పి.మురళి, జెఎస్ రాజు, సిహెచ్ వైకుంఠరావు, జి.చంద్ర శేఖర నాయుడు, జె.నీలయ్య, బి.గౌరీశ్వరరావు, ఎ.వెంకటప్పల నాయుడు, డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### బొబ్బిలిలో నూతన కంప్యూటరు, ప్రింటరు ప్రారంభం



విజయనగరం జిల్లా బొబ్బిలి డివిజన్ కేంద్రంలో యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయానికి ఉపాధ్యాయుల నిధి వితరణతో కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను కొనుగోలు చేశారు. ఈ కంప్యూటర్, ప్రింటర్లను యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.మధు, వి.ప్రసన్నకుమార్, రామకృష్ణ, ఆనంద్, సత్యంనాయుడు, స్వామి నాయుడు, గంగులు, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసే వరకు పోరాటం జిల్లా కార్యవర్గం తీర్మానం

సి.పి.యస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అలా చేసే వరకు పోరాడాలని యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికోసం శాసన సభ, శాసన మండలి సమావేశాల లోపు జిల్లాలోని అందరు యం.ఎల్.ఏ/ యంఎల్‌సి లకు ఉపాధ్యాయులు ర్యాలీగా వెళ్లి వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 11న కాకినాడ యు.టి.ఎఫ్ హోమ్ నందు జరిగిన యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు డి.రాఘవులు అధ్యక్షత వహించారు. సంఘ కార్యక్రమాలతో కూడిన కార్యదర్శి నివేదికను కార్యదర్శి టి. కామేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి కె.వి.ప్రసాద్‌బాబు ప్రవేశపెట్టారు. కుటుంబ సంక్షేమ పథకం నివేదికను పథకం కార్యదర్శి

సి. హెచ్. వి. రమణ ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానాలను జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్, ఐక్యోపాధ్యాయ పత్రిక నివేదికను జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావులు ప్రవేశపెట్టారు. ప్రచురణల నివేదికను జిల్లా కార్యదర్శి టి.వి.జి.జి.ఆర్ చక్రవర్తి, మహిళా ఉపసంఘం రిపోర్టును జిల్లా కార్యదర్శి మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం. వెంకటేశ్వరరావు, ఎయిడెడ్ ఉపసంఘం నివేదికను జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎయిడెడ్ ఉపసంఘం కన్వీనర్ జోగా అప్పారావు ప్రవేశపెట్టారు. కర్తవ్యాల రిపోర్టును రాష్ట్ర కార్యదర్శి కె.యస్‌యస్.ప్రసాద్ ప్రవేశపెట్టారు. నివేదికలపై హాజరైన శాఖల నుండి బాధ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేంలో ఉద్యమ సీనియర్ నాయకులు మరియు జిల్లా కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా కార్యదర్శులు యస్.జ్యోతిబసు, యం, విజయగౌరి, నల్లి విశ్వనాథ్, జి.అప్పలనాయుడు, యం.ఆర్.సి మోహన్, ఎ.షరీఫ్, పి.నాగేశ్వరరావు, టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, వి.సోనీ, పెంకె వెంకటేశ్వర రావు, ఆర్.వి.రమణ మూర్తి, కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి పి.సురేంద్రకుమార్, కోశాధికారి డి.యస్.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి.రమణ, వివి నరసారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్కుల పంపిణీ



రాజమండ్రి పి.బి.ముత్తారావు యు.టి.ఎఫ్ హోమ్ నందు దివంగత జి.ఎ.ఆర్.శర్మ, శ్రీమతి జి. సూర్యలక్ష్మిగార్ల కుటుంబ సభ్యులకు మార్చి 1న కుటుంబ సంక్షేమ పథకం సంఘీభావ విరాళం చెక్కులు రూ. 2లక్షల చొప్పున పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉద్యమ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, జిల్లా బాధ్యులు ఎన్.అరుణ కుమారి, యం.విజయగౌరి, టి.జి. వాషింగ్టన్, ఎ.షరీఫ్, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ కె.గోవిందు, రాష్ట్ర కౌన్సిలర్ బి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సబ్ కమిటీ సమావేశం

కాకినాడ యు.టి.ఎఫ్ హోమ్ నందు మహిళా సబ్ కమిటీ సమావేశం ఫిబ్రవరి 11న జిల్లా కార్యదర్శి మరియు కన్వీనర్ యం.విజయగౌరి ఆధ్వర్యములో జరిగింది. ఈ సందర్భముగా మహిళా సబ్ కమిటీ పునర్నిర్మాణం జరిగింది. జిల్లా కార్యదర్శి వి.సోనీ, రాష్ట్ర కౌన్సిలర్లు ఇ.శ్రీమణి, యస్.సరోజినీదేవి తదితరులు పాల్గొన్నారు.



**మహిళా ఉపాధ్యాయులకు స్టడీ సర్కిల్ :**

**రాజమండ్రి :** రాజమండ్రి పి.బి.ముత్తారావు యు.టి.ఎఫ్ టీచర్స్ హోమ్ నందు ఫిబ్రవరి 14న మహిళా ఉపాధ్యాయులకు స్టడీ సర్కిల్ నిర్వహించబడినది. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్. అరుణకుమారి 'నగదు రహిత లావాదేవీలు' అనే క్లాసును బోధించారు. జిల్లా కార్యదర్శి యం.విజయగౌరి హాజరైనారు.

**గుంటూరు జిల్లా**

## పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపుకు కృషి చేయాలి



యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 12న జిల్లా కార్యాలయం మైనేని ఉపాధ్యాయ భవన్‌లోని కెప్టెన్ విజయ ప్రసాద్ మీటింగ్ హాల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో, పాఠశాలల్లో ప్రైవేటీకరణను పెంచే విధంగా విధానాలు తయారవుతున్నాయని, ఆర్థిక రంగంలో మార్పుల ద్వారా సమాజంలో అన్ని రంగాల్లో మార్పులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్చి 9న జరిగే ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఉన్న అభ్యర్థులను తిరిగి గెలిపించడానికి, ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఈ రోజు విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రతిబింబించేపని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే సమర్థవంతంగా చేస్తున్నారని, అందు వల్ల ఎట్టి పరిస్థితుల్లో తిరిగి వారిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికిగానీ, విద్యా రంగానికి గానీ ఒరిగిందేమీ లేదని, రైల్వే బడ్జెట్, సాధారణ బడ్జెట్ రెండూ కలిపి ప్రవేశపెట్టినట్లు గొప్పగా చెప్పుకున్నారని, రాష్ట్రానికి కొత్తగా ఒక్క రైలుగానీ, రైల్వేలైన్‌గానీ, రైల్వే జోన్‌గానీ రాలేదని, ఇకపై ఈ బడ్జెట్ ఫక్తు కార్పొరేట్ వ్యక్తులకు లాభం కలిగించేదిగాఉంది తప్ప,

సామాన్యులకు ఎటువంటి ఉపయోగం లేదని చెప్పారు. ప్రత్యామ్నాయ విధానాలను సూచించే పిడిఎఫ్ ఎమ్మెల్సీలను తిరిగి గెలిపించాలని సూచించారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదా విద్యారంగాన్ని ప్రైవేటీకరించే విధంగా ఉందన్నారు. ఆందోళన కలిగించే పలు అంశాలు అందులో పొందుపరచబడ్డాయని, ప్రభుత్వ నిధులతో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం వంటి ప్రతిపాదనలున్నాయని అన్నారు. ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా ఉండాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. హనుమంతరావు జిల్లా రిపోర్టును ప్రవేశపెట్టగా, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఎం.కళాధర్, పిఐ పౌల్‌రాజు, ఎన్.సుందరరావు, సిహెచ్. ఆదినారాయణ, డి.లక్ష్మీపార్వతి, ప్రభాకర్ రావు, ఎండి దౌలా, గాలిబ్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### "నూతన విద్యా విధానం - సమగ్ర విశ్లేషణ"పై సదస్సు



**అచ్చెంపేట :** గుంటూరు జిల్లా అచ్చంపేట మండలంలో యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక షిర్డీసాయి కళ్యాణ మండపంలో ఫిబ్రవరి 9న విద్యా సదస్సునును ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యవక్తగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులందరిపై ఉందన్నారు. నూతన విద్యావిధానం ముసాయిదా-2016 విద్యారంగాన్ని ప్రైవేటీకరించేదిగా ఉందని, ఉపాధ్యాయుల సంక్షేమం పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. డిటెన్షన్ విధానం, గ్రేడులు, ఉపాధ్యాయుల ప్రమోషన్స్, ఇంక్రిమెంట్లు పనితీరు ఆధారంగా నిర్ణయించటం, పాఠశాలల్లో యాజమాన్య మితిమీరిన జోక్యం తగ్గించేందుకు యుటియఫ్ పోరాటాలు చేస్తుందని వివరించారు.

అనంతరం యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించుటలో తాత్సారం చేస్తోందని, సిపిఎస్ రద్దును కోరుతూ యుటియఫ్ ఉద్యమాలు చేస్తోందన్నారు. ఈ సదస్సులో ఎండిఓ డిజి నాయక్, ఎంఇఓ వి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు ఎ.ఎన్.కుసుమ కుమారి, బి.నరసింహారెడ్డి, అమరావతి శాఖ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాసరావు, అచ్చంపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.శ్రీనివాస రావు, ఎస్.కె.హసన్‌అహ్మద్‌లు మాట్లాడారు. యుటియఫ్ కార్యకర్తలు ఖాజవలి, సుధాకరరెడ్డి, కె.హనుమంతరావు, పద్మలత, ఝాన్సీ, సౌజన్య, అన్నపూర్ణ, వినీల, ధనలక్ష్మి, శ్రీదేవి, మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ నాయకులకు అవకాశమివ్వాలి - ఎంఏ గఫూర్




ఎమ్మెల్సీ పదవి ఒక హోదా, అలంకారం అని భావించకుండా ప్రజా సమస్యలపై పోరాడేందుకు లభించిన గొప్ప ఆయుధంగా భావించే ఉద్యమ నాయకులు డా॥ ఎం.గేయానంద్, కత్తినరసింహా రెడ్డిలను పశ్చిమరాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంఏ గఫూర్ పిలుపు నిచ్చారు. "ఎన్నికలు-ధనప్రభావం" అనే అంశంపై స్థానిక మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో ఫిబ్రవరి 23న యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో యుటియఫ్, ఎస్‌టియు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఏ గఫూర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య దేశాన్ని, ధనస్వామ్య దేశంగా మార్చా రన్నారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థులంతా కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో 435మంది కోటీశ్వర్లు, ఏపి అసెంబ్లీలో 81% కోటీశ్వర్లు వున్నారని, దీన్ని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ అనే సంస్థ వెల్లడించిం దన్నారు. వీళ్ళంతా ధన వంతులకు అనుకూలంగా చట్టాలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. చివరకు మేధావుల సభగా పేర్కొనే శాసనమండలి ఎన్నికలలో కూడ ధనప్రభావం తీవ్రంగా వుందన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థిగా ఎన్నికైన డా॥ ఎం.గేయానంద్ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని గేయానంద్ ప్రత్యక్ష పోరాటాలకు పూనుకున్నారన్నారు.

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సమస్యలను వినిపించే పిడిఎఫ్ పట్టభద్రులు, ఉపాధ్యాయ అభ్యర్థులు గేయానంద్, కత్తి నరసింహా రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సదస్సులో ప్రజాసంఘాల నాయకులు రామచంద్ర, భాస్కర్ యాదవ్, కర్రెన్న, రంగస్వామి, రాముడు (ఏఐటియుసి) యుటియఫ్ నాయకులు నాగమణి, రాఘవేంద్ర, భాస్కర్, దావీదు, దేవసహాయం, ఎస్‌టియు నాయకులు నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి పి.ఎస్.రాధాకృష్ణ, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై ప్రాతినిధ్యాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### కాంట్రిబ్యూటర్ పెన్షన్ రద్దు - పాత పెన్షన్ పునరుద్ధరించాలి



**రాజోలు :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానం తిరిగి పునరుద్ధరించుటకు శాసన సభలో తీర్మానం చేయమని యుటియఫ్ రాజోలు, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండల శాఖల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న భారీ ఎత్తున కార్యకర్తలు రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుకి వినతి పత్రం సమర్పించడమైనది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేయడం వల్ల 30 సం॥లు పైబడి సర్వీస్ చేసి రిటైరైన ఉద్యోగి, ఉపాధ్యాయ కుంటుబాలకు కనీస భద్రత లేకుండా పోయిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, రాజోలు మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, బిళ్ళ రాచయ్య, గటిగంటి శ్రీనివాస్, కెవిఎస్ఎన్ బాబు, ఎ.సత్తిబాబు, కె.రామదుర్గా రావు, బిళ్ళ చంద్రశేఖర్, మామిడికుదురు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.నాగేశ్వర రావు, కె.శ్రీనివాస్, మలికిపురం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కెవి రాధాకృష్ణ, కె.సురేష్ కుమార్, సఖినేటిపల్లి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.పాల్ సునీల్, కె.సూర్యచంద్రరావు మరియు నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

**అనపర్తి :**



నూతన పెన్షన్ విధానం రద్దుకై శాసనసభలో తీర్మానం చేయాలని శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి నియోజకవర్గ పరిధిలో గల అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాలకు చెందిన యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయులు రాయవరంలో వినతి పత్రం అందించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికూటి సరసారెడ్డి మాట్లాడుతూ ఈ నూతన పెన్షన్ విధానం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్, గ్రాట్యుటీ పిఎఫ్ వంటి సౌకర్యాలు లేకుండా పోయాయని అన్నారు.

గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ శాసనసభలో సిపిఎస్ విధానంపై చర్చలు చేపట్టి సిపిఎస్ రద్దుకు శాసనసభ తీర్మానంనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు ఐ.వి.రమణ, టి.శ్రీనివాసరావు, ఎం.వీర్రెడ్డి, పి.త్రిమూర్తు లు, టి.జయకృష్ణారెడ్డి, అంజనీకుమార్, ఐ.శ్రీనివాస్, జయప్రకాష్, గోవిందు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట:**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు – పాత పెన్షన్ విధానం తిరిగి పునరుద్ధరించుటకు శాసన సభలో తీర్మానం చేయాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూకు జగ్గంపేట మండల శాఖ ఫిబ్రవరి 19న వినతిపత్రం అందించింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజక వర్గంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, జిల్లా కుటుంబ సంక్షేమ పథక బాధ్యులు సి.కృష్ణ మూర్తి, ఎంవి సాయిరామ్, జగ్గంపేట అధ్యక్షులు పివివి సత్య నారాయణ, గండేపల్లి అధ్యక్షులు టి.శ్రీనివాస్, గోకవరం ప్రధాన కార్యదర్శి ఏ.గాంధీ, కిర్లంపూడి అధ్యక్షులు కె.ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి ఏవివి రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**



ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వరుపుల సుబ్బారావుకి జిల్లా కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి నాయకత్వంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి, శంఖవరం మండలాలల ఉపాధ్యాయులు ఫిబ్రవరి 18న ర్యాలీగా వెళ్లి సి.పి.యస్ రద్దుకోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు తోట సీతారామయ్య, జె.సోమరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఇ.రాంబాబు, మండలాలల ప్రధాన బాధ్యులు యస్.చిట్టి బాబు, ఆర్.డి.రామ లింగేశ్వరరావు, ఎన్. రామ చంద్రరావు, బి.తాతబాబు, ఆర్.త్రిమూర్తులు, ఆర్. కరుణశ్రీ, టి.శ్రీనివాసరావు, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేట :**



కొత్తపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి గారికి జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు నాయకత్వంలో కొత్తపేట, రావుల పాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల ఉపాధ్యాయులు ఫిబ్రవరి 18న ర్యాలీగా వెళ్లి సిపియస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు పి.మురుగేశ్వరరావు, వై.వి.యస్. ఎన్ బాలాజీ, మండలాల ప్రధాన బాధ్యులు యం.వి.వి. సత్య నారాయణ, టి.విజయకృష్ణ, కె.లక్ష్మీపతిరావు, ఎన్.డేవిడ్‌రాజు, యం.బి.వి.రమణ, యస్.వి.ఎన్.ప్రసాద్, వై.వి.వి.రమణ, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు. ది.22-01-2017వ తేదీన శాసన మండలి సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారికి జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి.రమణ, కుటుంబ సంక్షమ పథకం డైరెక్టర్ పి.మురుగైశ్వరరావుల ఆధ్వర్యములో సి.పి.యస్. రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు.

**రామచంద్రాపురం :**



రామచంద్రపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తోట త్రిమూర్తులు గారికి శాసన మండలి శాసనసభ్యులు పిల్లి సుభాశ్ చంద్రబోస్‌గారికి జిల్లా కార్యదర్శి యం.ఆర్.సి మోహన్ నాయకత్వంలో ఫిబ్రవరి 19న రామచంద్రాపురం రూరల్, రామచంద్రపురం పట్టణం, కె.గంగవరం మండలాల ఉపాధ్యాయులు ర్యాలీగా వెళ్లి సి.పి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.ఏడుకొండలు, మండల శాఖల ప్రధాన బాధ్యులు సి.హెచ్.వి.వి. సత్యనారాయణ, జి.వి.హనుమాన్, యం.వి.వి.సత్యనారాయణ, కె.అప్పారావు, పి.గుణ వంతుడు, యం.ప్రదీప్‌కుమార్, టి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం :**

అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారికి మాజీ జిల్లా కార్యదర్శి యం.టి.వి.ఎయస్. సుబ్బారావు నాయకత్వంలో ఫిబ్రవరి 19న అమలాపురం రూరల్, అమలాపురం పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల ఉపాధ్యాయులు ర్యాలీగా వెళ్లి సి.పి.యస్ రద్దు కోరతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమలో కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టరు బి.ఎన్. వెంకటేశ్వరరావు, బి.వి.ఆర్. ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పెన్నాడ శ్రీనివాసరావు, మండల శాఖ ప్రధాన బాధ్యులు జె.సాల్మన్‌రాజు, కాకిలేటి సురేష్, అప్పారి త్రిమూర్తులు, అడబాల రత్నాజీ, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పి.గన్నవరం :**



అనపర్తి శాసన సభ్యులు శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి నాయకత్వంలో ఫిబ్రవరి 19న అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల ఉపాధ్యా యులు ర్యాలీ వెళ్లి సి.సి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు యు.అంజనీ కుమార్, ఆర్. జయప్రకాష్ మండలాల ప్రధాన బాధ్యులు యస్.శ్రీరాములు, యస్. ప్రకాష్, కె.శ్రీనివాస్, సి.హెచ్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

**ముమ్మిడి వరం :**

ముమ్మిడివరం శాసన సభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు గారికి జిల్లా కార్యదర్శి జె. సత్యనారాయణ నాయకత్వంలో ఫిబ్రవరి 20న ముమ్మడివరం, ఐ.పోలవరం మండలాల ఉపాధ్యాయుల ర్యాలీగా వెళ్లి సి.పి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాల

ప్రధాన బాధ్యులు ఆర్.అప్పస్వామి, కె.రాము, ఆర్. నాగార్జునరావు, యు.ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



**పెద్దాపురం :**

పెద్దాపురం శాసన సభ్యులు మరియు రాష్ట్ర హోంశాఖా మాత్యులు ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ నిమ్మకాయల చిన్నరాజప్పకి ఫిబ్రవరి 20న జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావు నాయకత్వంలో పెద్దాపురం రూరల్, పెద్దాపురం పట్టణం, సామర్లకోట రూరల్, సామర్లకోట పట్టణ ఉపాధ్యాఉలు సి.పి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.ప్రసాద్ బాబు, మండల శాఖల ప్రధాన బాధ్యులు పి.జి.గోపాలరావు, యు.సూర్యనారాయణ, సి.హెచ్. సీతారామ్ కుమార్, బొజ్జా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**మండపేట :**



మండపేట శాసన సభ్యులు శ్రీ వేగుళ్ల జోగేశ్వరరావు గారికి జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు నాయకత్వంలో ఫిబ్రవరి 20న కపిలేశ్వర పురం, మండపేట రూరల్, మండపేట పట్టణం, రాయవరం మండలాల ఉపాధ్యాయులు ర్యాలీగా వెళ్లి సి.పి.యస్. రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం సహకార్యదర్శి పి.సురేంధ్ర కుమార్, డైరెక్టర్ ఆర్.యస్.య.ఎన్. మూర్తి, మండల శాఖల బాధ్యులు యస్.యస్.ఎన్.మూర్తి యస్.సూర్య నారాయణ, గంటి వీర్రాజు, డి.శ్రీనివాసరావు, కె.గోపాలకృష్ణారెడ్డి, బి.సతీష్‌బాబు, యం.విజయ కుమార్, జి.మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పిఠాపురం :**

పిఠాపురం శాసన సభ్యులు శ్రీ యస్.వి.యస్.యన్ వర్మగారికి జిల్లా కోశాధికారి కె.వి.ప్రసాద్ బాబు నాయకత్వంలో ఫిబ్రవరి 25న పిఠాపురం రూరల్, పిఠాపురం పట్టణ ఉపాధ్యాయులు సి.పి.యస్ రద్దుకోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శాఖల బాధ్యులు పి.వెంకటరెడ్డి, బి.వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



**రంపచోడవరం :**



రంపచోడవరం శాసన సభ్యులు శ్రీమతివంతల రాజేశ్వరి గారికి కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ యస్.నాగప్రసాద్ నాయకత్వంలో ఫిబ్రవరి 25న అడ్డతీగల మండల ఉపాధ్యాయుల సి.పి.యస్. రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వై. గవర్రాజు తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ రూరల్ :**

కాకినాడ రూరల్ శాసన సభ్యురాలు శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి గారికి ఫిబ్రవరి 25న జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ నాయకత్వంలో కాకినాడ రూరల్, కరప మండలాల ఉపాధ్యాయుల సి.పి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి.వి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ పి.రాజబాబు, మండల శాఖల ప్రధాన బాధ్యులు ఎ.హరి, ఎన్.యం.సోమేశ్వరరావు, శ్రీనివాస కుమార్, బి.శ్రీనివాసరావు, పి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రాజానగరం :**



రాజానగరం శాసన సభ్యులు శ్రీ పెందుర్తి వెంకటేష్ గారికి ఫిబ్రవరి 27న మాజీ రాష్ట్ర కౌన్సిలర్ కె.రమేష్ కుమార్ నాయకత్వంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల

ఉపాధ్యాయుల సి.పి.యస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాల బాధ్యులు సి.హెచ్. దయానిధి, యం.శ్రీనివాస్, యం.భాస్కరరావు, యం.శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి రూరల్ :**



రాజమండ్రి రూరల్, కడియం మండలాల ఉపాధ్యాయులు సిపియస్ రద్దు కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని మార్చి 3న వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.ఆంజనేయులు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ కె.గోవిందు, మండల శాఖల బాధ్యులు టి.వి.రమేష్, ఆర్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**సిపిఎస్ రద్దు కోరుతూ యుటియఫ్ ర్యాలీ**

సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మార్చి 2న ర్యాలీ నిర్వహిం చారు. మార్చి 2న ఢిల్లీలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ర్యాలీ మరియు ధర్నాకు మద్ధతుగా నిర్వహించిన ఈ ర్యాలీ సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శంకర్ విలాస్ సెంటర్‌వద్ద జరిగిన ఈ ప్రదర్శనలో ఉపా ధ్యాయులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందడం అనేది ఉద్యోగి హక్కు అని గతంలోనే సుప్రీంకోర్టు చెప్పడం జరిగింది. సిపిఎస్ విధానంలో ఒక ఉద్యోగిలేక ఉపాధ్యాయుడు మరణిస్తే కనీసం గ్రాట్యుటీ కూడా పొందే అవకాశం లేకుండా ఉందనీ ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ ర్యాలీలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పిజి పాల్‌రాజ్, ఎం.కళాధర్, ఆడిట్ కమిటీ మెంబర్ ఎన్‌వి జగదీష్‌కుమార్ వివిధ మండల శాఖల బాధ్యులు, పట్టణశాఖల బాధ్యులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**సిపిఎస్ రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ (ఎఐఎస్‌జిఇఎఫ్) ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ తరపున మార్చి 2న జంతర్‌మంతర్ వద్ద జరిగే మహాధర్నా విజయవంతం కావాలని, ఏపియుటియఫ్ దీనికి సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తుందని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. సిపిఎస్ రద్దు కోరుతూ అనేక సంఘాలు పోరాడుతున్నాయని అఖిలభారత స్థాయిలో కూడా ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కొత్త పెన్షన్ విధానం షేర్ బ్రోకర్లకు, కార్పొరేట్లకు మినహా ఉద్యోగులకు ఉపయోగం లేదన్నారు.

**అనంతపురం జిల్లా**

**సిపిఎస్ విధానం - భవిష్యత్ పోరాటం**



**ఉరవకొండ :** ఫిబ్రవరి 20న ఉరవకొండ, అనంతపురం జిల్లా నందు సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు యుటియఫ్ ఉరవకొండ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు మరియు ఆల్ యూనివర్శిటీస్ ఉద్యోగులు & వర్కర్స్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏవి నాగేశ్వరరావు హాజరై సిపిఎస్ రావడానికి మూలం తెలియచేసి, భవిష్యత్తులో సిపిఎస్ రద్దుకై ఉమ్మడి ఐక్యఉద్యమాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్మించాలని తెలియజేయడం జరిగింది.

అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ 2015 నుండి నేటి వరకు యుటియఫ్ అనేక ఉద్యమాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేసిందని, భవిష్యత్తులో కూడా ఫ్యాప్టో మరియు జెఏసి ఆధ్వర్యంలో ఐక్యఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకలు అధ్యక్ష ప్రధానకార్యదర్శులు గోపాల్, శేఖర్, రఘు, జయరాములు, బండయ్య మహేష్‌బాబు, వేణుగోపాల్, శర్మ, యు.గోపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయిని

కోడికూతకు.....ముందు నిదుర లేచి
గడియారంలో .... సెకన్ల ముల్లు లా...
ఇంటి పని .... వంట పని ....కోసం
చకచకా....నలువైపులా... తిరుగుతూ
పిల్లలు....వారి.... కార్యియర్‌లు....
సద్దడం....లో...కాస్త అయినా
సహాయం వస్తుంది....అని
ఒక ... పెద్ద... చేతి కోసం....
కాసేపు ... ఎదురుచూపి
గురక....రాగం....రాగయుక్తం
వినపడితే....
పోన్లే ...పాపం అని.... క్షమించి...
అందరూ....వెళ్లి పోయాక....
కాస్తన్నా...తినే...వ్యవధి...లేని
మహిళా ఉపాధ్యాయిని....
నడవడం.... మరిచిపోయి
పరుగు పరుగున.... వెళ్ళి
వృత్తికి....న్యాయం చేసే ... క్రమంలో
క్రొవ్వొత్తి...లా కరుగుతున్న
ఆరోగ్యాన్ని ... పక్కన పెట్టి
నలుగురు ఎక్కాల్సిన
ఆటో...లో... పదిమందిని
ఎక్కించినా... ఓర్చుకొని
అక్కడక్కడ...ఎదురయ్యే
వికృత...చేష్టలు...చూసి చూడక
అక్కడికక్కడే...మరచిపోయి
అప్పుడప్పుడు... వినబడే మాటలు
స్పష్టంగా... విన్నా... విననట్లు
అప్పటికప్పుడే... వదిలేసి...
ముందుకొచ్చి దుఃఖం
ఇంటికొచ్చి... చెప్పదామనుకుంటే
నీవెంతమటుకు...చనువిచ్చావో...
అని...శల్యపరీక్ష...చేసే...
ఎర్రని...చూపులు...గుర్తొచ్చి
రేపు...స్నేహితురాలికి...చెప్పకుందాం
అని...బాధను కూడా... వాయిదావెసి....
పొద్దుణ్ణించి చేసిన సేవలో...
కనీసం .... చిన్న... పొగడ్తన్నా...
దొరుకుతుందేమో...అని...వెతికి....
లోపాలు...సుదీర్ఘమైన
విమర్శలు...మాత్రమే...దొరికి...
కలుక్కు...మన్న...మనసు
రెండు....నీటిబొట్లు...కార్చినా...
మళ్లీ మొదలు పెడుతుంది
అంతే లేని సమస్యలతో....రణం
కేవలం....సానుభూతి....మాత్రమే
ఆశించే...ఆ...అల్పజీవి...
తనకోసం...పది రూపాయలు
స్వేచ్ఛగా...ఖర్చు పెట్టలేని
సంపాదించే...కడు...పేదరాలు
నడుము వాల్చడానికి
అరగంట...కేటాయించలేని
మరజీవితపు...అనవాలు
ఆధునిక జీవిత చదరంగంలో
ఎటుపోవాలో...ఎలా వేగాలో...
పాలుపోక ... వీలుకాక...
సతమతమౌతున్న...
"మహిళా ఉపాధ్యాయిని..."
శత కోటి...పాదాభివందనాలు
ఆమెకే.... ఈ ... కవితాశ్రువులు
ఎప్పటికీ ...అంకితాలు

రచన : పట్టెం బాబురావు, గుంటూరు జిల్లా

## మోదమెగిరిపోయి ఖేదమాయె

పెద్దనోట్ల రద్దు పేదల కేమిచ్చె?
మోదమెగిరిపోయి ఖేదమాయె
నల్లధనము నంత వెల్లడించెదరంబు
రద్దు చేసినారు పెద్ద నోట్లు
బ్యాంకు లైనులందు బారులు తీరింది
పేదలొకరె తప్ప, పెద్దలేరి?
ట్విస్టు చేసె కొంత - పోస్టలు వర్గంబు
పక్కదారి పట్టె బ్యాంకు కొంత
వెలికి వచ్చు ధనము విఘ్నేశు పెండ్లాయె
ఉన్న డబ్బుకూడ ఊడిపడదు
ఎవరి మేలు కొరకు ఇన్నిన్ని చట్టాలు
అన్న దౌటు వచ్చె అందరకును
కొట్టగలిగె కొన్ని కుంభ స్థలాలను
పాట్లుపడెను పేదవాడు కూడ
ఏమొ, ఇంక ముందు ఇంకేమి జరుగునో
ఓర్పు పట్టె ప్రజలు - మార్పు కొరకు
నీతి మార్గమందె నేతలు నిలిచినన్
భరత జాతి బాగుపడును సుమ్ము!!
పురిటి నొప్పులైన - పుట్టిన బిడ్డడే
తీర్చగలుగు - తల్లి తీరు తెన్ను
నేడు కష్టమైన - మోడులు చిగురెత్త
ఫలిత మందినపుడె - పండుగగును!!

రచన : కాకరపర్తి దుర్గాప్రసాద్, కాకినాడ రూరల్

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా ....**"**ఐక్యఉపాధ్యాయ**", యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ–520002. **E-Mail** : **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ఉద్యోగుల ఆరోగ్య పథకము క్రింద మాస్టర్ హెల్త్‌స్కీమ్‌పై కమిటీ ఏర్పాటు ఉత్తర్వు
   **జిఓ ఎంఎస్ నం.58; తేది.07.02.2017**
2. ఆరోగ్యరక్షా పథకము అమలు మార్గదర్శకాల ఉత్తర్వు
   **జిఓ ఆర్‌టి నం.59; తేది.07.02.2017**
3. మార్చి 6 నుండి సమ్మెటివ్ ఎసెస్‌మెంట్ పరీక్షల ఉత్తర్వు
   **ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.3/బి/సి&టి/2016; తేది.07.02.2017**
4. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పంపుటకు మార్గదర్శకాల ఉత్తర్వు
   **డా॥ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టు సర్క్యులర్ నం.ఎన్‌టిఆర్ విఎస్‌టి /338/ఇహెచ్‌ఎస్(ఎంఆర్ గైడ్‌లైన్స్)/2017; తేది.08.02.2017**
5. విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ మార్గదర్శకాల ఉత్తర్వు
   **పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.100/పిఎస్-1/2016; తేది.13.02.2017**
6. భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల పోస్టులు అప్‌గ్రేడేషన్ మార్గదర్శకాలు
   **పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.882/డి1-4/2011; తేది.14.02.2017**
7. పై ఉత్తర్వులకు మరికొన్ని అదనపు సూచనల ఉత్తర్వు
   **పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.882/డి1-4/2011; తేది.18.02.2017**
8. ఆదాయపు పన్ను తగ్గింపు సందర్భంలో పరిశీలించవలసిన అంశాల గురించి ఉపఖజానా అధికారులకు సూచనల ఉత్తర్వు
   **మెమో నం.హెచ్6/1164/2017; తేది.16.02.2017**
9. ఏపి మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు 2015 వేతన సవరణ స్కేళ్ళ అమలు ఉత్తర్వు
   **పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.169/ఏ1/ఏపిఎంఎస్ / పిఆర్‌సి/2015; తేది.22.02.2017**
10. 2017 క్యాలెండర్ సంవత్సరంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల ప్రధాన బాధ్యులకు ఆన్‌డ్యూటీ ఉత్తర్వు
    **జిఓ ఆర్‌టి నం.429; తేది.22.02.2017**
11. 2017 మార్చి 31వరకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటు 8%గా కొనసాగింపు ఉత్తర్వు
    **జిఓ ఆర్‌టి నం.318; తేది.22.02.2017**
12. 'మహాశివరాత్రి' సందర్భంగా సెలవు ఉత్తర్వు
    **జిఓ ఆర్‌టి నం.443; తేది.23.02.2017**
13. కరువు మండలాల విద్యార్థులకు కావలసిన మధ్యాహ్న భోజన ప్లేట్స్ ఇండెంట్ పంపవలసిందిగా ఉత్తర్వు
    **పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.120/ఎండిఎం/ 2016; తేది.28.02.2017**
14. మార్చి 14 నుండి సమ్మెటివ్ పరీక్షలు సవరణ ఉత్తర్వు
    **ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.3/బి/సి&టి/2016, తేది.02.03.2017**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించడానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

**- సంపాదకవర్గం**

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ" లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబరు పంపండి.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**

**చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

మెయిల్ : *ikyopadhyaya1975@gmail.com*